


# జోరుగా నామినేషన్ల పర్వం..

## నామినేషన్లకు ఇంకా కొన్ని గంటలే

**హైదరాబాద్ నవంబరు 9 ప్రభాతవార్త :** నామినేషన్ల ఘట్టం ముగియడానికి మరికొన్ని గంటల సమయమే మిగిలి ఉంది. ఈ నెల 3వ తేదీ నుంచి నామినేషన్ల పర్వం ప్రారంభం కాగా, శుక్రవారంతో ముగియనుంది. దీంతో నగర వ్యాప్తంగా ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఊపందుకుంది. అన్ని పార్టీల నేతలు సకాలంలో నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో ఇంతవరకు నామినేషన్ల దాఖలు చేయని అభ్యర్థులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. తిథుల రీత్యానూ, గురు, శుక్రవారాలు శుభ దినాలుగా భావిస్తుండటంతో ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేశారు. సనత్‌నగర్ నుంచి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, సికింద్రాబాద్ నుంచి డిప్యూటీ స్పీకర్ టి.పద్మారావుగౌడ్, అంబర్‌పేటలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ముషీరాబాద్‌లో ముఠా గోపాల్, ఖైరతాబాద్‌లో ఎమ్మెల్యే దానం నాగేందర్, కాంగ్రెస్ అభ్యర్థి పి.విజయారెడ్డి, బిజెపి అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డి, కూకట్‌పల్లి నుంచి తదితరులు నామినేషన్ దాఖలు చేసినవారు ఉన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందేందుకు రాజకీయ పార్టీలు వ్యూహాన్ని ముమ్మరం చేశారు. ఓటింగ్ సమయం సమీపిస్తున్న కొద్దీ ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ప్రజాక్షేత్రంలో విమర్శలను ఎదుర్కొంటున్నాయి. వీధులు, కాలనీల్లో ర్యాలీలు, సభలు, పాదయాత్రలు నిర్వహిస్తూ ఓటర్లను ప్రభావితం చేసేందుకు అభ్యర్థులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల పోరులో మాటల యుద్ధం, సవాళ్లతో రాజకీయాలు వేడెక్కాయి. ప్రచార సీజన్‌లో బహిరంగ సభలు, రోడ్‌షోలు, జాతీయ, రాష్ట్ర స్థాయి నేతలో అంతర్గత సమావేశాలు, స్టార్ క్యాంపెయిన్లు చేస్త ఓట్లు దండుకునేందుకు అభ్యర్థులు తమదైన శైలితో ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల్లో కీలక ఘట్టమైన నామినేసన్ల దాఖలు తుది దశకు చేరకుంది. తహాశీల్దారు, మున్సిపాలిటీ కార్యాలయాలు నామినేషన్ల సందడి నెలకొన్నాయి.

స్వతంత్ర అభ్యర్థుల నుంచి ప్రధాన పార్టీల అభ్యర్థుల వరకు మద్దతు దారులతో పాటు పెద్ద ఎత్తున తరలివచ్చి నామినేషన్లు దాఖలు చేశారు. అదే సమయంలో ఇప్పటికే నామినేషన్లు దాఖలుచేసిన కొందరు మరోసారి అదనపు సెట్ దాఖలు చేశారు. ఇక అభ్యర్థులు ఈ నెల 10వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు సంబంధిత రిటర్నింగ్ అధికారి కార్యాలయాల్లో నామినేషన్లు దాఖలు చేసేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది.



నామినేషన్ దాఖలు చేస్తున్న తలసాని శ్రీనివాస్‌యాదవ్, భారీ ర్యాలీగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు

# ఎన్నికల నామినేషన్ దాఖలు చేసిన మంత్రి తలసాని

## గజమాలలతో స్వాగతం పలికిన కార్యకర్తలు, అభిమానులు

**సికింద్రాబాద్, నవంబర్ 9 ప్రభాతవార్త :** బ్రహ్మాండమైన మెజారిటీతో మూడోసారి విజయం సాధిస్తానని బీఆర్ఎస్ సనత్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. గురువారం సికింద్రాబాద్‌లోని జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ముందుగా వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసంలో వివిధ ఆలయాల పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అనంతరం తల్లి తలసాని లలితాబాయి కాళ్లకు మొక్కి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

నివాసం నుంచి బన్సీలాల్‌పేట్‌లో జబ్బార్ కాంప్లెక్స్ వద్దకు చేరుకొని అక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్‌జీవన్‌రామ్ విగ్రహా లకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అక్కడి నుండి ఆయన వేలాది మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యాకర్తలు, అభిమానులతో కలిసి సిటీలైట్ హోటల్, బాటా, ప్యాట్నీ, హరి హర కళాభవన్ మీదుగా నార్త్‌జోన్ జీహెచ్ఎంసీ కార్యాలయం వద్దకు భారీ ర్యాలీగా చేరుకున్నారు. దారి పొడవునా కార్యాకర్తల నినాదాలు, డప్పు చప్పుళ్లతో ఎంతో కోలాహలంగా నెలకొంది. రెండు చోట్ల గజమాలలను భారీక్రేన్ సాయంతో మంత్రికి అలంకరించారు.

నామినేషన్ దాఖలుచేసిన అనం తరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రం లో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటవుతుందని చెప్పారు. ఈ కార్యాక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజవకర్గం బీఆర్ఎస్ ఇంచార్జి తలసాని సాయికిరణ్‌యాదవ్, కార్పొరేటర్ లు హేమలత, కొలన్ లక్ష్మీ, హేమలత, మాజీ కార్పొరేటర్‌లు నామన శేషుకుమారి, అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్, అత్తిలి శ్రీనివాస్‌గౌడ్, గుర్రం పవన్ కుమార్ గౌడ్, వెంకటేషన్ రాజు, కొలన్ బాల్‌రెడ్డి, హన్మంతరావు, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన కాలేరు వెంకటేష్

హైదరాబాద్, నవంబరు 9 ప్రభాతవార్త : అంబర్‌పేట నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్ నామినేషన్ దాఖలు చేశారు. గురువారం ఉదయం కాచిగూడ, లింగంపల్లి శ్రీ రాఘవేంద్ర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం కార్యకర్తలు, నాయకులతో కలిసి భారీగా ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. సంప్రదాయ డప్పు వాయిద్యాలు, బోనాలు, కేరళ సింగారి మేలమ్ వాయిద్యాల మధ్య భారీ ర్యాలీగా బయలుదేరిన కాలేరు వెంకటేష్‌కు కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలి రావడంతో రోడ్లన్నీ గులాబీమయం అయ్యాయి. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం కాలే వెంకటేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చి రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. దీని ఫలితంగా ప్రజల్లో బిఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజా ఆదరణ పెరిగిందని, మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేయనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై ఎలాంటి వ్యతిరేకత లేదని నియోజకవర్గ పరిధిలో గడిచిన ఐదేళ్లలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేశామని ఆయన తెలిపారు. ఇంటింటికి వెళ్లి ఎన్నికల మేనిఫెస్టో వివరించి తనకు ఓటు వేసి గెలిపించాలని తన పాదయాత్రలు పూర్తిగా విజయవంతం అవుతున్నాయని, ప్రజల స్పందన బాగుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు బ్రహ్మరథం పడుతున్నారని, తనను ఆహ్వానించి హారతులు పడుతున్నారని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తామని అంతా ముక్తకంఠంతో చెప్తున్నారన్నారు. సిఎం కెసిఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను చూసి రోజు వందల మంది బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో మాకు పోటీ ఎవరున్నారు అన్నది మేము ఆలోచించడం లేదని, మాకు దరిదాపుల్లో ఎవరు లేరని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల్లో వడ్డించిన విస్తరిలా ఉన్న బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. కొందరు ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల వద్దకు వస్తారని..తాను మాత్రం నిత్యం ప్రజలలోనే ఉంటాననే విషయం అందరికీ తెలుసునన్నారు. నిత్యం జనం మధ్యనే ఉంటూ..ఏ అవసరం ఉన్నా అండగా ఉంటున్నానన్నారు. సుమారు 60 పథకాలు తెచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం ముందు, ఆరు గ్యారెంటీలంటూ కాంగ్రెస్ చేస్తున్న హడావిడిని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. ఇటీవల అన్ని సర్వేలలో బిఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని తేలిందన్నారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట, గొల్నాక, బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్లు విజయ్‌కుమార్‌గౌడ్, దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, పద్మా వెంకటరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బి.వెంకటరెడ్డి, దిడ్డి రాంబాబు, డాక్టర్ శిరీష్ ఓంప్రకాష్‌యాదవ్, బిల్డర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


నామినేషన్ దాఖలుకు భారీ ర్యాలీగా బయలుదేరిన కాలేరు వెంకటేష్


ఎన్నికల అధికారికి నామినేషన్‌పత్రాలు అందజేస్తున్న ఠాకూర్ అమర్‌సింగ్

### కార్వాన్ సెగ్మెంట్ బిజెపి అభ్యర్థి
## ఠాకూర్ అమర్‌సింగ్ నామినేషన్ దాఖలు

**- నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న కేంద్రమంత్రి వి.కె.సింగ్**

**మెహిదీపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త :** కార్వాన్ సెగ్మెంట్ బిజెపి అభ్యర్థి ఠాకూర్ అమర్‌సింగ్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. తాళ్లగడ్డ హనుమాన్ దేవాలయం నుంచి ప్రారంభమైన నామినేషన్ ర్యాలీలో కేంద్రమంత్రి వి.కె.సింగ్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయన అభిమానులతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా కేంద్రమంత్రి వి.కె.సింగ్‌కు భారీ గజమాలతో సత్కరించిన అనంతరం కార్వాన్ దర్బార్ మైసమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించారు. బైక్ ర్యాలీ గోల్కొండ తహసీల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది. అనంతరం కేంద్రమంత్రి వి.కె.సింగ్ మాట్లాడుతూ..కార్వాన్ మజ్లిస్ పార్టీ చేతుల్లో ఉండడంతోనే నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కార్వాన్ అభివృద్ధి చెందాలంటే బిజెపి అభ్యర్థి ఠాకూర్ అమర్‌సింగ్ గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మజ్లిస్ పార్టీని ఓడించే సత్తా బిజెపికి మాత్రమే ఉందని ఠాకూర్ అమర్‌సింగ్ తెలిపారు. ఓటర్లు ఇతర పార్టీల నేతలు చెప్పే మాయ మాటలకు మోసపోవద్దని, వారికి ఓట్లు వేసినా మజ్లిస్ ఖాతాలోకే వెళతాయన్నారు. ఎన్నికల్లో ఓటర్లు కమలంపువ్వు గర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## మల్కాజిగిరి బిజెపి అభ్యర్థిగా వెంకటేష్ నామినేషన్ దాఖలు


నామినేషన్ దాఖలు చేస్తున్న ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేష్

**అల్వాల్, నవంబరు 9 ప్రభాతవార్త:** మల్కాజిగిరి భారతీయ జనతాపార్టీ అభ్యర్థిగా ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు దండుగుల వెంకటేష్ నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. నియోజకవర్గానికి ఇప్పటివరకు పార్టీ అభ్యర్థిని ప్రకటించని నేపథ్యంలో వెంకటేష్ నామినేషన్ దాఖలు చేయడం విశేషం. గురువారం జిహెచ్ఎంసి మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు అందించారు. నామినేషన్ దాఖలుకు శుక్రవారం ఆఖరి తేదీ కావడం పార్టీపరంగా ఇప్పటివరకు అభ్యర్థి ఖరారు కాని నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా నామినేషన్ వేసినట్లు దండుగుల వెంకటేష్ తెలిపారు. పార్టీ ఎవరికి టిక్కెట్ ఇచ్చినా గెలుపు కోసం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## రాజేంద్రనగర్ నియోజకవర్గంలో 38 నామినేషన్లు దాఖలు

**నార్సింగి, నవంబర్ 9 ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో 9.వ, తేదీ సాయంత్రం వరకు మొత్తం 38.మంది నామినేషన్లు వేశారని ఆర్.ఓ మల్లయ్య తెలిపారు. ఇందులో బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ రెండు సెట్లు, బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి రెండు సెట్లు, కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్ ఒక సెట్, ఇండియా ప్రజా బందు నుంచి పాల్మకుల మధు, యుగ తులసీ పార్టీ నఉంచి ఆనంద్‌రెడ్డి, జై మహాభారత్ పార్టీ నుంచి భవాని, నవరంగ కాంగ్రెస్ పార్టీ నుంచి అబ్దుల్ అజీజ్, బహుజన ముక్తి పార్టీ నుంచి కీర్తి కుమారి, బిఎస్‌పి నుంచి జైసింహాలతో పాటు స్వతంత్ర్య అభ్యర్థులు తమ నామినేషన్లను సమర్పించినట్లు ఆర్ఓ వివరించారు. 10.వ, తేదీ మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్లు వేసేందుకు అవకాశం ఉందని మల్లయ్య తెలిపారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో చిక్కిన ఫైర్ ఆఫీసర్

**మూసాపేట, నవంబర్ 9, ప్రభాతవార్త :** లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు ఓ ఫైర్‌ఆఫీసర్. దీపావళీ పండుగ నేపథ్యంలో బానాసంచా దుకాణం ఏర్పాటు అనుమతికోసం ఓ వ్యక్తి కూకట్‌పల్లిలోని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఫరీద్‌ను ఆశ్రయించాడు. అయితే ఇందుకుగానూ రూ. 3,500 లంచం డిమాండ్ చేశాడు ఫరీద్. ఈ క్రమంలో అతను ఏసీబీని ఆశ్రయించడంతో అధికారులు పక్కప్లాన్‌తో లంచం తీసుకుంటుండగా ఫరీద్‌ను పట్టుకున్నారు. ఈ మేరకు కేసు అధికారులు నమోదు చేసుకుని విచారణ చేపడతామన్నారు.

# అడ్డా కూలీ ..జిందాబాద్..!

**ఎలక్షన్ల నేపథ్యంలో పెరిగిన డిమాండ్**

**ర్యాలీకి ఒకరేటు ..డోర్‌టుడోర్ తిరిగితే మరోరేటు**

**మూడు పూటలా భోజనం, స్పెషల్ ప్యాకేజీలు**




**హైదరాబాద్, నవంబర్ 9, ప్రభాతవార్త:** వాళ్లు రోజువారీ కూలీలే కానీ రకరకాల రాజకీయ జెండాలు, రంగులరంగుల ప్లకార్డులు పట్టుకుని తిరుగుతారు. ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తారు. ఎన్నికల కదనరంగంలో బరిలో ఉన్న అభ్యర్థులకు మంది మార్భలం, కార్యకర్తల భలం లేకపోయినా అన్నివిధాలుగా అండగా నిలిచి అభ్యర్థుల బలాన్ని చాటుతారు. వాళ్లే రాజకీయపార్టీల ప్రచారానికి ర్యాలీలు నిర్వహించే అడ్డా కూలీలు. ఇటీవల భవన నిర్మాణాలు రోడ్డుపనులు చేసేందుకు అడ్డాలపై పడిగాపులు కాసిన వలసకూలీలకు ఆకస్మాత్తుగా డిమాండ్ వచ్చేసింది. దీంతో ఇప్పుడు నగరవ్యాప్తంగా అడ్డాకూలీలకు కనిపించడంలేదు. ఎందుకంటే ప్రచారంలో బిజీగా ఉన్నారు కాబట్టి.. కొంతమంది నెలరోజులపాటు ఏదో ఒక పార్టీ దగ్గర కూలీ మాట్లాడుకుని జైకొడుతుండగా మరికొందరు ఏరోజుకారోజు ఏపార్టీ ప్రచారానికి పిలిచినా వెళ్లేందుకు సిద్దంగా ఉన్నారు. అంతే కాదు..రాజకీయ పార్టీలకు ఈప్రచార కూలీలను చేరవేసేందుకు మేస్త్రీలు, చిన్నపాటి కాంట్రాక్టర్లను కూడా రంగంలోకి దిగారు.

పార్టీలతో బేరసారాలు మాట్లాడుకుని కూలీలను సరఫరా చేస్తున్నారు. కేవలం ప్రచారాలు, ర్యాలీలు, ప్రదర్శనలే కాదు. బహిరంగసభలకు సైతం కూలీలను సరఫరా చేసే టీమ్‌లు ఇప్పుడు గట్టిగానే పనిచేస్తున్నాయి. ఇటు ఉప్పల్ నుంచి ఆటు టోలీచౌకీ, లంగర్‌హౌజ్ వరకు, కర్మన్‌ఘాట్ నుంచి మేడ్చల్ వరకు వందలాది అడ్డాల్లో పనికోసం ఎదురు చూసే వేలాది మంది రాజకీయ పార్టీలకు కార్యకర్తలుగా పని చేస్తున్నారు.

**ప్రచారంలో అన్ని సదుపాయాలు..**

ప్రచారంలో పరగులుపెట్టే కూలీలకు రోజువారీ వేతనంతో పాటు ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్నిసదుయాపాలు లభిస్తుండటంతో ఏ పార్టీ వెనక చూసినా గుంపులు గుంపులుగా కనిపిస్తున్నారు. ప్రతిరోజు రూ.500చొప్పున వేతనంతో పాటు ఉదయం టిఫిన్, మహ్యాహ్నం భోజనం, రాత్రికి మందు బాటిల్ ఇవ్వడంతో కూలీలు పోటీపడుతున్నారు.

సికింద్రాబాద్, సీతాఫల్‌మండి, వారాసిగూడ, గాంధీ హాస్పిటల్ తదితర ప్రాంతా లకు చెందిన వందలాది మంది అడ్డాకూలీలు ఇప్పుడు పార్టీల ప్రచారంలోనే ఉంటున్నారు. మహిళలు ఈఎన్నికల ఉపాధి కోసం పోటీపడుతు న్నారు. ఆయా పార్టీల నాయకులు కొందరు ముందు నడిస్తే జెండాలు పట్టుకుని కండువాలు ధరించి వాళ్ల వెనకు నినాదాలు ఇస్తూ నడవటమే అడ్డా కూలీల పని, ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు, తిరిగి ..పార్టీలు ఏర్పాటు చేసిన షెల్టర్లలో సేదతీరి ఆతర్వాత సాయంత్రం నుంచి రాత్రి ఎని మిది గంటల వరకు ప్రచారం కొనసాగిస్తున్నారు.

# రాజేంద్రనగర్‌లో భారీ మెజారిటీతో గెలుస్తా

## బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి

**నార్సింగి, నవంబర్ 9 ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో భారీ మెజారిటీతో విజయం సాధిస్తానని బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం తోకల శ్రీనివాస్‌రెడ్డి కుటుంబసభ్యులతో కలిసి మైలార్‌దేవుపల్లిలోని హనుమాన్‌దేవాలయంలో నామినేషన్ పత్రాలకు పూజలు నిర్వహించారు. అనంతరం వేలాదిమంది బిజెపి నాయకులు, కార్యకర్తల జయజయ ధ్వనులు, భాజా బజంత్రీలు మధ్య, సుమారు 10 కిలో మీటర్ల దూరం అభిమానులు దారి పొడవునా పూల వర్షం కురిపిస్తుండగా మైలార్‌దేవుపల్లినుంచి రాజేంద్రనగర్‌లోని ఆర్‌ఓ కార్యాలయంకు చేరుకున్నారు. ర్యాలీలో అభిమానులు కాషాయం జెండాలు పట్టుకొని, కండువాలు మెడలో వేసుకొని జైశ్రీరాం... జైజై శ్రీరాం, భారత్‌మాతాకి జై... అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం శ్రీనివాస్‌రెడ్డి తన రెండోసెట్ నామినేషన్ పత్రాలను ఆర్‌ఓ మల్లయ్యకు అందజేశారు. మీడియా పాయింట్ వద్దకు వచ్చి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశంను కల్పించిన జాతీయ, రాష్ట్ర నాయకులందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కేంద్ర కమ్యూనికేషన్ మంత్రి దేవుసేన చౌహాన్, బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆర్‌ఓ మల్లయ్యకు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న తోకల శ్రీనివాస్‌రెడ్డి


నామిపేషన్ పత్రాలు అందజేస్తున్న బిజెపి అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డి

## కేంద్రమంత్రి వెంటరాగా ఖైరతాబాద్‌లో చింతల నామినేషన్

**ఫిల్మ్‌నగర్, నవంబర్ 09, ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే ఖైరతాబాద్ బిజెపి అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డి గురువారం నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి భాజపా నేతలు విష్ణువర్ధన్‌రెడ్డి, అమర్‌నాథ్ వెంటరాగా లకిడికాపూల్‌లోని మీరా సెన్సేషన్ థియేటర్ నుంచి ర్యాలీతో వెళ్లి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఖైరతాబ్ నియోజకవర్గంలో భాజపా అభ్యర్థి చింతల విజయం సాధించడం తథ్యమని అన్నారు. చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే నియోజకవర్గం పట్ల నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో భాజపా విజయం సాధించి తాను భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, భాజపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్‌లో 50 వేల మెజార్టీతో గెలుస్తా : ఆదం సంతోష్

**అడ్డగుట్ట, నవంబర్ 9ప్రభాతవార్త:** సికింద్రాబాద్ నియోజకవర్గంలో యాభై వేల మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ తెలిపారు. బుధవారం సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా ఆదం సంతోష్ బీఫామ్‌తో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా తుకారాంగేట్‌లో తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ జెండాను ఎగరవేసి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకుంటామన్నారు. సికింద్రాబాద్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న పద్మారావుగౌడ్ సికింద్రాబాద్ అభివృద్ధిని పట్టించుకోకుండా ఆస్థులు సంపాదించుకున్నారని ఆరోపించారు. కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు గంట రాజు సాగర్, ఆదం సృజన్, సందీప్‌రాజ్, కొండల్, వెంకటేశ్వర్లు, వహిద్, బబ్లూ, శ్రీనివాస్, అనీల్, జయరాజ్ పాల్గొన్నారు.

## ఆదంను భారీ మెజార్టీతో గెలిపించాలి

### కేంద్ర మాజీ మంత్రి సన్మాన్ ఖుర్షిద్

సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్‌కుమార్ బుధవారం రాత్రి తుకారాంగేట్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి కేంద్ర మాజీ మంత్రి, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి సన్మాన్ ఖుర్షిద్ పాల్గొని ఈ ఎన్నికల్లో ఆదం సంతోష్‌ను బారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు ఎమ్మెల్యే రూబి మనోహర్, మాజీ కార్పోరేటర్లు ఆదం ఉమా దేవి, రత్నకుమారి,


సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలుచేస్తున్న సంతోష్‌కుమార్


సనత్‌నగర్ బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు సమర్పిస్తున్న మర్రి శశిధర్‌రెడ్డి





నామినేషన్ దాఖలు చేయడానికి బయలుదేరుతున్న వివేకానంద

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద భారీ ర్యాలీ

**నిజాంపేట్, నవంబర్ 9, ప్రభాతవార్త :** ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మేయర్ కోలన్ నీలాగోపాల్‌రెడ్డి గురువారం ఎమ్మెల్యే కెపి వివేకానంద నివాసానికి వెళ్లి అక్కడి నుంచి నామినేషన్ దాఖలకు బయలుదేరారు. ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఆయా డివిజన్ల పరిధిలో డిప్యూటీ మేయర్, ఫ్లోర్‌లీడర్, ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షుడు, కార్పొరేటర్లు, అధ్యక్షుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కెపి వివేకానందకు మద్దతుగా వారి నాయకత్వం వర్ధిల్లాలని బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రగతి నగర్ కెజిఆర్ కన్వెన్షన్ నుండి భారీ బైక్ ర్యాలీగా సూరారం కట్టమైసమ్మ ఆలయం వద్దకు చేరుకొని అక్కడి అమ్మవారిని దర్శించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో అతి భారీ ర్యాలీగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్, నియోజకవర్గం కార్పోరేటర్లు, బిఆర్ఎస్ అధ్యక్షు, అనుబంధ కమిటీల సభ్యులు, సీనియర్ నాయకులు, యువనాయకులు, మహిళా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నామినేషన్‌కు ముందు రేణుక ఎల్లమ్మ ఆలయంలో కాంగ్రెస్ అభ్యర్థి హనుమంతరెడ్డి పూజలు

**నిజాంపేట్, నవంబర్ 9, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభ్యర్థి కొలను హనుమంతరెడ్డి దంపతులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాచుపల్లిలోని రేణుకఎల్లమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం అదే గ్రామంలో ఉన్న జీతేపీర్ దర్గాలో పూజలు నిర్వహించి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రాగా భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ సమర్పించడానికి తరలివెళ్లారు.

## నామినేషన్ వేసేందుకు బయలుదేరిన ఆనంద్‌కుమార్‌గౌడ్



నామినేషన్ వేసేందుకు వెళ్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి ఆనంద్‌కుమార్‌గౌడ్

**అఫ్జల్‌గంజ్, నవంబర్ 9 ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్ గురువారం ఆసిఫ్‌నగర్ ఎంఆర్ఓ కార్యాలయంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి లావణ్యకు నామినేషన్ పత్రాలను అందచేశారు. ఆయనవెంట ప్రభుత్వ విప్ ఎం.ఎస్.ప్రభాకర్‌రావు, సంజయ్, మాజిత్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్



అభివాదం చేస్తున్న శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్

**శేరిలింగంపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త :** శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వి.జగదీశ్వర్‌గౌడ్ గురువారం నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. నల్లగండ్ల మల్లన్న దేవాలయం, హైదర్‌నగర్ జై మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు, దర్గాలో ప్రార్ధనలు చేసిన అనంతరం హైదర్‌నగర్ నుంచి మియాపూర్, చందానగర్, లింగంపల్లి మీదుగా జోనల్ కార్యాలయానికి ర్యాలీగా చేరుకున్నారు. మార్గమధ్యలోని హైదర్‌నగర్, చందానగర్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. లింగంపల్లిలోని తుల్జాభవాని ఆలయంలో నామినేషన్ పత్రాలతో పూజలు నిర్వహించిన అనంతరం నేరుగా జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో జగదీశ్వర్‌గౌడ్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌రెడ్డికి సమర్పించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు నిర్ణయించుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతాయని ఆయన స్పష్టం చేశారు. మియాపూర్, మదీనగూడ, చందానగర్,తారానగర్,ఆదర్శ్‌నగర్ వద్ద కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్‌కు కార్యకర్తలు ఘనస్వాగతం పలకటంతో పాటు గజమాలలతో సత్కరించారు. నామినేషన్ ర్యాలీలో హాఫీజ్‌పేట్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్‌గౌడ్,మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్, హైదర్‌నగర్ మాజీ కార్పొరేటర్ జానకి రామరాజు, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, బూత్ కమిటీ సభ్యులు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం: అరికెపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, నవంబర 9 ప్రభాతవార్త :** రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించటం ఖాయమని శేరిలింగంపల్లి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరికెపూడి గాంధీ అన్నారు. సార్వత్రిక ఎన్నికలలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అబ్యర్థి అరికెపూడి గాంధీ ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్‌నగర్‌బి బ్లాక్‌లో గల హనుమాన్ దేవాలయంలో కార్పొరేటర్ హమీద్‌పటేల్,బిఆర్ఎస్‌పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రేమ్‌నగర్ ఏబ్లాక్,బిబ్లాక్,మార్తాండ్‌నగర్‌హనీఫ్‌కాలనీలలో అరికెపూడి గాంధీ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సిఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహాయ, సహకారంతో అభివృద్ధి సంక్షేమం నినాదంతో 9వేల కోట్లతో నియోజకవర్గాన్ని ప్రగతిపథంలో నడిపించామన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామ రక్షయని అన్నారు. కేసీఆర్ భీమా ప్రతి ఇంటికి ధీమా అని, అందరికి సన్నబియ్యం, అసరా పెన్షన్లపెంపు, దివ్యాంగుల పెన్షన్ పెంపు, 4వందలకే గ్యాస్ సిలెండర్ ఇవ్వడం గొప్పవిషయమన్నరు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుభంద సంఘాల ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.



ప్రచారంలో దూసుకెళుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి అరికెపూడి గాంధీ

# కూకట్‌పల్లిలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

## ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్

**కూకట్‌పల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త :** కూకట్‌పల్లి కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ నామినేషన్ ర్యాలీ హోరెత్తింది. గురువారం ఉదయం కెపిహెచ్‌బి మూడో ఫేస్‌లోని వరసిద్ధి వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అక్కడనుండి పార్టీ నేతలు కార్యకర్తలు బోనాలు డబ్బులు కళాకారుల విన్యాసాల నడుమ ర్యాలీ ముందుకు సాగింది. టెంపుల్ బస్టాప్‌లో పార్టీ నేతలు భారీ గజమాలతో బండి రమేష్‌ను సత్కరించారు. రమేష్‌కి మద్దతుగా టీజెఎస్ సిపిఐ సిపిఎం నేతలు పాల్గొన్నారు. కెపిహెచ్‌బి వీధులన్నీ కాంగ్రెస్ పార్టీ జెండాలు యువత కేరింతలతో జనసంద్రం అయ్యాయి. కెపిహెచ్‌బి ధనలక్ష్మీ సెంటర్ రోడ్ నెంబర్ వన్ లోధ టవర్స్



ర్యాలీలో పాల్గొన్న పార్టీ శ్రేణులు

4వ పేస్ మసీదు కైతలాపూర్ ఆంజనేయ నగర్ మీదుగా మూసాపేటలోని జోనల్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. ర్యాలీలో టిపిసిసి ప్రతినిధి సత్యంశ్రీరంగం యువనేత గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఐయు నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నామినేషన్ దాఖలు అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ పార్టీ నేతలు కార్యకర్తల ఉత్సాహం తనకి బలన్ని చేకూర్చిందన్నారు. కాంగ్రెస్ గెలుపు ఖాయమని బిఆర్ఎస్ తట్ట బుట్ట సర్దుకుని సిద్ధంగా ఉండాలన్నారు. ఈ రెట్టించిన ఉత్సాహంతో కూకట్‌పల్లిలో కాంగ్రెస్ జెండా ఎగురవేసి సోనియాగాంధీకి బహుమతిగా ఇస్తామని అన్నారు. ఆరు నూరైనా ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. ఇప్పటికే కర్ణాటకలో అక్కడ ప్రకటించిన గ్యారెంటీలు విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. 30వ తేదీన కాంగ్రెస్ దెబ్బకి బిఆర్ఎస్ బాక్స్ బద్దలవుతుందని ఘాటుగా స్పందించారు.



మాట్లాడుతున్న విజయారెడ్డి

## ఖైరతాబాద్ నియోజవకర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా విజయారెడ్డి నామినేషన్

**ఫిల్మ్‌నగర్, నవంబర్ 9, ప్రభాతవార్త :** ఖైరతాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి, దివంగత పీజేఆర్ కుమార్తె పి.విజయారెడ్డి గురువారం అభిమానులు, కార్యకర్తల సమక్షంలో నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు ముందు మొదట తల్లి సులోచన ఆశీస్సులు పొంది, ఖైరతాబాద్ లైబ్రరీ(బడా గణేష్) వద్ద ఉన్నటువంటి తన తండ్రి పిజెఆర్‌కు పూలమాల వేసి నివాళులు అర్పించి ఆశీస్సులు పొంది, తరుపది భారీ ర్యాలీతో మహంకాళి దేవాలయం చేరుకున్నారు. అనంతరం మహంకాళి అమ్మవారికి పూజలు నిర్వహించి ఆశీస్సులు పొంది, భారీ ర్యాలీతో ఖైరతాబాద్ జోనల్ కమీషనర్ కార్యాలయంలో నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్ పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా పిజెఆర్ విజయారెడ్డిని గెలిపిస్తే పిజెఆర్‌కు పునర్జన్మను ఇచ్చినట్లేనన్నారు. రాత్రి పగలు కష్టపడి పీజేఆర్ బిడ్డ విజయారెడ్డిని గెలిపించాల్సిందిగా కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. విజయారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిపిస్తే నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తానన్నారు. అనంతరం కార్మిక నేత బి.నర్సింహారెడ్డికి, బిఎన్‌రెడ్డికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి కోమటిరెడ్డి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్, సికింద్రాబాద్ డిసిసి అధ్యక్షులు అనిల్‌కుమార్‌యాదవ్ వెంటరాగా విజయారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఖైరతాబాద్ నియోజకవర్గం నుండి భారీఎత్తున నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పీజెఆర్ అభిమానులు భారీఎత్తున పాల్గొన్నారు.

### జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ అభ్యర్థి

## మాగంటి గోపినాథ్ నామినేషన్ దాఖలు



నామినేషన్ వేస్తున్న గోపినాథ్

**ఫిల్మ్‌నగర్, నవంబర్ 9, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపినాథ్, మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి గురువారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు ముందు భారీ ర్యాలీతో జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మతల్లి గుడికి చేరుకుని విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి పూజలు నిర్వహించారు. అనంతరం భారీ కాన్వాయ్‌తో బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 2లోని షేక్‌పేట తహసిల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్, విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో పోటిపడ్డ విష్ణువర్ధన్‌రెడ్డి తాను ఒకే బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని, గెలుపు నల్లేరుపై నడికేనని మెజార్టీ ఎంతనేది ముఖ్య కాదని, గెలుపే ప్రధానమని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ కార్యకర్తలు మాగంటి అభిమానలు, పివిఆర్ మద్దతుదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏఐఎఫ్‌బి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కుమ్మరి వెంకటేష్‌యాదవ్ నామినేషన్ దాఖలు

**సంజీవరెడ్డి నగర్, నవంబర్ 9, ప్రభాతవార్త :** సనత్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఏఐఎఫ్‌బి పార్టీ తరపున కుమ్మరి వెంకటేష్ యాదవ్ గురువారం సికింద్రాబాద్‌లోని జిహెచ్ఎంసి జోనల్ కమీషనర్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు.



నామినేషన్ పత్రాలను అందజేస్తున్న వెంకటేష్‌యాదవ్

## శేరిలింగంపల్లిలో బహుజనుల విజయం ఖాయం

### వంగూరు శ్రీనివాస్‌యాదవ్

**శేరిలింగంపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త :** శేరిలింగంపల్లిలో ఈదఫా బహుజనుల విజయం ఖాయమని బహుజన్ సమాజ్‌పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం అభ్యర్థి ఒంగూరు శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. బిఎస్‌పి అభ్యర్థిగా గురువారం ఆయన తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బహుజనులకు న్యాయం జరుగాలంటే వారంతా బిఎస్‌పి పక్షాన నిలవడం ఒక్కటే మార్గమన్నారు. ఈరోజు కేవలం డబ్బుబలం ఉన్నత వార్గల బలం ఉన్న పార్టీలే దేశంలో, రాష్ట్రంలో రాజ్యమేలుతున్నాయన్న నిజాన్ని బహుజనులు గుర్తించాలన్నారు. తనపై ఎంతో నమ్మకంతో తమ పార్టీ అధినేత తనకు శేరిలింగంపల్లి టికెట్ కేటాయించారని శేరిలింగంపల్లిలో అఖండ విజయం సాధించి ఆయన నమ్మకాన్ని నిలబెడతానని ధీమా వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లిలో దీర్ఘకాలంగా నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తాను అహర్నిషలు పాటు పడుతానన్నారు. అంతకు ముందు ఆయన తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి శేరిలింగంపల్లిలోని వివిధ డివిజన్లలో ర్యాలీ నిర్వహించారు.

## 11న మాదిగ విశ్వరూప సభకు లక్షలాది మంది తరలి రావాలి : మంద క్రిష్ణ మాదిగ



మాట్లాడుతున్న మంద క్రిష్ణ మాదిగ

**కంటోన్మెంట్,నవంబర్ 9 ప్రభాతవార్త:** ఎసీ వర్గీకరణ ద్వారాతోనే మాది ఉప కులాలకు భవిష్యత్తు ఉంటుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద క్రిష్ణమాదిగ పిలుపునిచ్చారు. గురువారం కంటోన్మెంట్ 1వ వార్డు బాపూజీనగర్‌లో నిర్వహించిన మాదిగల సభకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసం గించారు. ధర్మాన్ని గెలిపించేందుకు, న్యాయాన్ని నిలబెట్టేందుకు ఈ నెల 11న సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహించ తలపెట్టిన మాదిగల విశ్వరూప మహ సభకు భారత ప్రధాని నరేంద్ర మోడి కృషి చేస్తున్నారన్నారు. సభను విజయవంతం చేసేందుకు మాదిగ ఉప కులాలన్నీ ఇండ్లకు తాళాలు వేసి తరలి రావాలన్నారు. కంటోన్మెంట్ ఎమ్మార్పీఎస్ ఇన్‌ఛార్జి ఇటుక శ్రీ కిషన్ మాదిగ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అజిత్ కళ్యాణ్, కాంపాల్లి శ్రీకాంత్,మంద మధుకర్, రొట్టెల సునీల్ పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి

**కంటోన్మెంట్, నవంబర్ 9 ప్రభాతవార్త:** ఎసీ రిజర్వేషన్ల వర్గీకరణకు తక్షణమే చట్ట బద్ధత కల్పించాలని కోరుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద క్రిష్ణమాదిగ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో తలపెట్టనున్న మాదిగ ఉప కులాల విశ్వరూప మహ సభను విజయవంతం చేయాలని కోరుతూ రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎన్.విజయరావు మాదిగ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బాలనరి సింహ్మ మాదిగ, తాటికాయల యేసు రత్నం మాదిగ, బాబు మాదిగ, శివకుమార్‌మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## గోపినాథ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లోకి చేరికలు..

**ఫిల్మ్‌నగర్, నవంబర్ 9, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపినాథ్ జూబ్లీహిల్స్ క్యాంప్ కార్యాలయంలో శ్రీనగర్ కాలనీ డివిజన్ నాయకుడు అప్పుఖాన్ ఆధ్వర్యంలో గురువారం వెంకటగిరిలో ఒరిస్సాకు చెందిన సుమారు 50మంది మాగంటి గోపినాథ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరూ లాక్‌డౌన్ సమయంలో కోవిడ్ భారిన పడి మరణిస్తున్న సమయంలో వారికి పెద్ద దిక్కులాగా దేశ మొత్తంలో కెసిఆర్ ఒకరే ఆదుకున్నారన్నారు. ఆహారం, టీకా, సొంత ఊర్లకు వెళ్ళడానికి ప్రత్యేక రైళ్ళు ఏర్పాటు చేసి రూ. 2000 డబ్బు ఇచ్చి వారి సొంత రాష్ట్రానికి రాచ మర్యాదలతో పంపించారని కొనియాడారు. కరోనా ఉన్న దేశంలో ఎక్కడ ఏసీ రూమ్ పని చేయలేదని, ఆరోజు మేము ప్రాణాలతో బ్రతికి, తిరిగి హైదరాబాద్‌లో పనిచేస్తున్నామంటే అది కెసిఆర్ దయ అని అన్నారు. అలాగే మాగంటి గోపినాథ్ ప్రాణాలకు తెగించి కరోనాకు ఎదురొడ్డి నిలబడి, ప్రతి ఒక్కరికి టీకాలు వేయించి అందరికీ అండగా నిలిచారన్నారు. ఆ కృతజ్ఞతతోనే మాగంటి గోపినాథ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్‌గూడ డివిజన్ కార్పోరేటర పటేల్, బసవరాజు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్‌కుమార్, డీజే నాయక్, అశోక్ బెహరా, దీపక్ బెహరా తదితరులు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాగంటి గోపినాథ్



కమలం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న శ్రీశైలంగౌడ్

## బిఆర్ఎస్ నుంచి బిజెపిలోకి భారీ చేరికలు..

**జీడిమెట్ల, నవంబర్ 9, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్‌లో బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపిలోకి వలసల పర్వం కొనసాగుతుంది. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకరి సాయిప్రతాప్ ఆధ్వర్యంలో గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ బస్తీలు, కాలనీల్లోని నాయకులు, 500 మందితో, ముదిరాజ్ సంఘం పెద్దలు శ్రీశైలంగౌడ్ సమక్షంలో బిజెపిలో చేరగా, వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్ అభ్యర్థి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి కుత్బుల్లాపూర్‌కు చేసిందేమి లేదని, కుత్బుల్లాపూర్ అభివృద్ధి శ్రీశైలంగౌడ్‌తోనే సాధ్యమని భావించి బిజెపిలో చేరుతున్నట్లు వారు తెలిపారు. దమ్మెన కుమారస్వామి, తెల్ల బాలరాజు, ఉమేష్, బక్కని పాండు, దమ్మని యశ్వంత్, విష్ణుముది రాజ్, సాయిబాబా, రాజగోపాల్, కృష్ణవేణి, వర్ధని కిట్టుముదిరాజ్, సునీల్, జీవన్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు సాయి నాథ్‌నేత, బాలప్ప, గరిగే శేఖర్ ముదిరాజ్, మోతే శ్రీనివాస్ యాదవ్, ఏర్వ వెంకట్, కంది శ్రీరాములు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచితాలకు ఆశపడి ఓట్లు అమ్ముకోవద్దు

**సైఫాబాద్, నవంబరు 9 ప్రభాతవార్త:** రానున్న అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని ఓటర్లను చైతన్యవంతం చేసేందుకు కృషిచేస్తామని ప్రజాహోరు, ప్రజాపోరు తెలిపింది. మీడియా సహకారంతోపాటు కరపత్రాల పంపిణి, సభలు, సమావేశాలు, వివిధ పద్దతుల ద్వారా ప్రజలను చైతన్యం చేస్తామని సంస్థ ప్రతినిధులు బద్దం రవీందర్‌రాజారెడ్డి, ఎం.శ్రీనివాస్ కుమార్ గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెప్పారు. ప్రజాస్వామ్యం మనుగడ కోసం ఓట్లును ప్రజలు అమ్ముకోరాదని, ఉచితాలకు అశపడి ఐదు ఏళ్ళకొకసారి వచ్చే ఎన్నికల్లో బ్రతుకులను నాశనం చేసుకోవద్దని వారు సూచించారు.

## భారత్ పబ్లిక్ వెల్ఫేర్ పార్టీ 117 స్థానాల్లో పోటీ

**సైఫాబాద్, నవంబరు 9 ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భారత్ పబ్లిక్ వెల్ఫేర్ పార్టీ 117 స్థానాల్లో అభ్యర్థులను పోటీకి నిలబెడుతున్నదని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.ఎన్.దాస్, జగదీశ్వర్ తెలిపారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ 40 స్థానాలు మహిళలకు, 77 స్థానాలు పురుషులకు కేటాయిస్తున్నామని చెప్పారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబాలకు ఒక కోటి రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని, ఈ మేరకు 400 కుటుంబాలను గుర్తించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో వరకట్నం నిషేధాన్ని పటిష్టంగా అమలుచేస్తామని, ఉద్యోగాలు, వ్యాపారాలు లేనివారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, వారి బ్రతుకుదెరువు కోసం 5 లక్షల నుంచి కోటి వరకు రుణ సదుపాయం కల్పిస్తామని, పేద అమ్మాయిలు పెళ్లికి ఆర్థిక సహాయంగాని, బంగారంగాని అందిస్తామని, ప్రతి జిల్లాలో జర్నలిస్టులకు ఇళ్ళు నిర్మించి అందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో సృజన తదితరులు పాల్గొన్నారు.

## బహదూర్‌పుర నియోజకవర్గం ఎంఐఎం అభ్యర్థిగా మహ్మద్ ముబీన్

**చార్మినార్, నవంబరు 9 ప్రభాతవార్త:** పాతబస్తీ బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం ఎంఐఎం అభ్యర్థిగా శాస్త్రిపురం డివిజన్ కార్పొరేటర్‌గా కొనసాగుతున్న మహ్మద్ ముబీన్‌ను పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. పాతబస్తీ నవాబ్‌సాహెబ్‌కుంట ప్రాంతానికి చెందిన మహ్మద్ ముబీన్ ఆగాపుర, రంనాస్‌పుర డివిజన్ల నుంచి కార్పొరేటర్‌గా విజయం సాధించారు.ప్రస్తుతం రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శాస్త్రిపురం డివిజన్ కార్పొరేటర్‌గా మహ్మద్ ముబీన్ కొనసాగుతున్నారు.ఎంఐఎం అధ్యక్షులు, హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ గురువారం మహ్మద్ ముబీన్‌ను బహదూర్‌పుర నియోజకవర్గం ఎంఐఎం అభ్యర్థిగా ప్రకటించారు.ఈ సందర్భంగా మహ్మద్ ముబీన్ మాట్లాడుతూ ప్రజలు ఎంఐఎంకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.బహదూర్‌పుర నియోజకవర్గం నుంచి ఎన్నికల్లో పోటీ చేయటానికి అవకాశం కల్పించిన పార్టీ అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీకి మహ్మద్ ముబీన్ ధన్యవాదాలు తెలిపారు.

## బహదూర్‌పుర కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ దాఖలు



రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రం అందజేస్తున్న రాజేష్ కుమార్

**చార్మినార్, నవంబరు 7 ప్రభాతవార్త:** బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పులిపాటి రాజేష్ కుమార్ గురువారం తన నామినేషన్ దాఖలు చేశారు. నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ధశరథ్ సింగ్ రాథోడ్‌కు నామినేషన్ పత్రాలను రాజేష్ కుమార్ అందజేశారు. కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు జి.నిరంజన్, కార్యదర్శి జి.కన్నయ్య లాల్, కాంగ్రెస్ నాయకులు కాశమోని శ్యామ్‌రావు ముదిరాజ్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,బానుచందర్,మీర్ అసద్ అలీ,నజీర్‌లు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా అజారుద్దీన్ నామినేషన్ దాఖలు



నామినేషన్ దాఖలు చేస్తున్న అజారుద్దీన్

**ఫిల్మ్‌నగర్, నవంబర్ 9, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఇండియన్ మాజీ కెప్టెన్, ప్రముఖ క్రికెటర్ అజారుద్దీన్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్‌గూడలోని కృష్ణకాంత్ పార్క్ నుండి కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలతో కలిసి మొహమ్మద్ అజారుద్దీన్ ర్యాలీగా వెళ్ళి షేక్‌పేట్ తహసిల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాన్ని అందజేశారు. నామినేషన్ పత్రం దాఖలు సమయంలో ఖైరతాబాద్ జిల్లా సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అనిల్ కుమార్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు కె.ఉపేందర్‌రెడ్డి, భవానిశంకర్ కార్యకర్తలు వెంటరాగా అజారుద్దీన్ నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నారు. సికింద్రాబాద్ జిల్లా డిసిపి అధ్యక్షులు అనిల్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ మహమ్మద్ అజారుద్దీన్ జూబ్లీహిల్స్‌కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పెద్ద మెజార్టీతో గెలవబోతున్నారని జోష్యం చెప్పారు. ఈ ర్యాలీలో ఈఎల్ రామయ్య, సల్ల యాదగిరి, మనోజ్‌యాదవ్, శాసనాల గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

### ముచ్చటగా మూడోసారి

## వివేకానంద విజయభేరి మోగించాలి..

**పేట్ బషీరాబాద్, నవంబర్ 9, ప్రభాతవార్త :** ముచ్చటగా మూడవసారి బిఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గురువారం కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యలయంలో నామినేషన్ దాఖలు చేయనున్న కెపి వివేకానందకు దేవుడి ఆశీస్సులు ఉండి నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో దిగ్విజయంగా విజయభేరి మోగించాలని హిందూ, క్రిస్టియన్, ముస్లిం, బౌద్ధ మత పెద్దలు సర్వమత ప్రార్ధనలు చేశారు.

# 17న నగరంలో పారిశ్రామికవేత్తల ఆత్మీయ సమ్మేళనం

**సైఫాబాద్, నవంబరు 9 ప్రభాతవార్త:** మీటింగ్ మిలియన్ నెట్ వర్క్ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన నగరంలోని నోవాటెల్ హోటల్‌లో వ్యాపారవేత్తలు,పారిశ్రామికవేత్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని ఆ సంస్థ వ్యవస్థాపక ఛైర్మన్ మడిపడిగె రాజు చెప్పారు. గురువారం హిమాయత్ నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ సంస్థలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న చిన్న, చిన్న వ్యాపారుల నుంచి లక్షల కోట్లు టర్నోవర్ చేసే కంపెనీల వారు సభ్యులుగా ఉన్నారని, అతి తక్కువ కాలంలోనే వందలాది మంది సభ్యులుగా చేరారని చెప్పారు. ఈ ఆత్మీయ సమ్మేళనం ద్వారా వ్యాపారస్తులు, పారిశ్రామికవేత్తలు వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవడానికి అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు. 17వ తేదీన జరిగే ఆత్మీయ సమ్మేళనంలో ప్రపంచం నలుమూలల నుంచి 400



మాట్లాడుతున్న రాజు

మందికిపైగా సభ్యులు పాల్గొంటారని చెప్పారు. ముఖ్య అతిథులుగా సౌత్ ఇండియా షాపింగ్ మాల్ అధినేత ఎస్.రాజమౌళి, వాసవీ బిల్డర్స్ అధినేత విజయ్‌కుమార్ పాల్గొంటారని, తమ సంస్థలో సభ్యులుగా చేరదలుచుకున్న వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు 9306012345, 9965624111 నెంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు. సమావేశంలో సంస్థ ప్రతినిధులు సిద్ధార్థ, శ్రీనివాస్, శ్రీకాంత్, సమన్, జ్యోతి, రాజేశ్వరి, తేజస్వీ, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఊపందుకున్న కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నామినేషన్ల పర్వం

**ఒకే రోజు తొమ్మిది.. మొత్తం 25 నామినేషన్ల దాఖలు**

**శాసనసభ్యులు వివేకానంద, కాంగ్రెస్ అభ్యర్థి కొలను హనుమంతరెడ్డితో పాటు బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్**

**కుత్బుల్లాపూర్, నవంబరు 9 ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల దాఖలుకు కేవలం ఒకరోజుమాత్రమే ఉండటంతో గురువారం నామినేషన్ల పర్వం ఒక్కసారిగా ఊపందుకుంది. గురువారం తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థి స్థానిక శాసనసభ్యులు కె.పి.వివేకానంద్, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కొలను హనుమంతరెడ్డితో సహ తొమ్మిదిమంది తమ నామినేషన్ పత్రాలను దాఖలుచేశారు. దీనితో స్థానిక రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద గట్టి బందోబస్తిని పోలీసులు ఏర్పాటుచేశారు. తెలంగాణ రాష్ట్రసమితి (టిఆర్ఎస్) అభ్యర్థి ప్రస్తుత శాసనసభ్యులు కె.పి. వివేకానంద్ సూరారం కట్టమైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలుచేసి మందిమార్భలంతో నామినేషన్ పత్రాలను ఎంఎల్సి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ టిఆర్ఎస్ ఇంచార్జి శంభీపూర్‌రాజు, బొడ్డు వెంకటేశ్వరరావు, కుమ్మరి కిషన్‌రావు, నిజాంపేట్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలాగోపాల్ రెడ్డిలతో కలిసి దాఖలుచేయగా, కాంగ్రెస్ నుండి పోటీచేస్తున్న కొలను హనుమంతరెడ్డి ఐడిపిఎల్ కాలనీ సమీపంలోని రాయల్ ఫంక్షన్‌ప్యాలెస్ నుండి భారీ కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకుని ఎన్నికల అధికారి పులి సైదులుకు నామినేషన్ పత్రాలను ముఖ్యనాయకులు కొలను శ్రీనివాస్‌రెడ్డి, కొలను రాజశేఖర్‌రెడ్డి, తన కూతురు మేఘన రామ్‌గోపాల్‌రెడ్డిలతో కలిసి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. భారతీయ జనతాపార్టీ అభ్యర్థిగా కూన శ్రీశైలంగౌడ్, భారత చైతన్య యువజన పార్టీనుండి కటకం మంజులత, స్వతంత్ర అభ్యర్థిగా సాయికుమార్ పంతుల, భారతీయ జనతాపార్టీ అభ్యర్థిగా కూన దినేష్‌కుమార్‌గౌడ్, స్వతంత్ర అభ్యర్థిగా మహ్మద్ మొసిన్, పిరమిడ్ పార్టీ తరుపున వి.కిరణ్‌కుమార్, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ నుండి మహ్మద్ వాజిద్, రాష్ట్రీయ సనాన్య ప్రజాపార్టీ నుండి మహ్మద్ ఆజార్ లు తమ నామినేషన్లను కుత్బుల్లాపూర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పులి సైదులుకు దాఖలుచేశారు.

## కంటోన్మెంట్‌లో విజయం బిఆర్ఎస్‌దే : లాస్య సందిత



నామినేషన్ దాఖలు చేస్తున్న లాస్య నందిత

**కంటోన్మెంట్, నవంబర్ 9 ప్రభాతవార్త:** సిఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆశీర్వాదంతో కంటోన్మెంట్ బరిలో నిలిచిన తనకు అన్నివర్గాల ప్రజలు సంపూర్ణ మద్దతు పలుకుతున్నారని బీర్ఎస్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్య నందిత తెలిపారు. కంటోన్మెంట్ కార్యాలయంలో ఆర్ఓ మధుకర్ నాయక్‌కు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అనేక సంక్షేమ కార్యాక్రమాలు ప్రవేశపెట్టి తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు చేరువైందని అన్నారు. కంటోన్మెంట్‌లో విజయం సాధించి ముఖ్యమంత్రికి కానుకగా ఇస్తానని తెలిపారు. ఈ కార్యాక్రమంలో గజ్జెల నాగేష్, జక్కుల మహేశ్వర్‌రెడ్డి, అనితా ప్రభాకర్, నళిని కిరణ్, పాండుయాదవ్, భాగ్యశ్రీ, శ్యామ్‌కుమార్, లోకనాథం, హారిక ఇతర నేతలు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్‌లో ఎనిమిది నామినేషన్‌లు దాఖలు



నామినేషన్ దాఖలు చేస్తున్న బీజేపీ అభ్యర్థి మేకల సారంగపాణి

**సికింద్రాబాద్, నవంబర్ 9 ప్రభాతవార్త :** సికింద్రాబాద్ సెగ్మెంట్ కోసం గురువారం ఎనిమిది మంది అభ్యర్థులు తమ నామినేషన్‌లను దాఖలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి టి. పద్మారావు గౌడ్, బీజేపీ అభ్యర్థి మేకల సారంగపాణి రెండు సెట్లు, బీజేపీ నుంచి మేకల కీర్త, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రెండవ సారి నామినేషన్ దాఖలు చేశారు. భలిరాజ పార్టీ అభ్యర్థిగా డి.నాగేశ్వర్‌రావు, ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థి కృష్ణ గోల్కొండ, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా పి. భవాని, ఎం. సునితలు నామినేషన్‌లు సమర్పించారు.

## ఫిల్మ్‌నగర్‌లో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం..

**ఫిల్మ్‌నగర్, నవంబర్ 9, ప్రభాతవార్త :** ఫిల్మ్‌నగర్ 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షులు మామిడి నర్సింగ్‌రావు ఫిల్మ్‌నగర్‌లోని వివిధ బస్తీలలో గురువారం పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిల్మ్‌నగర్ పరిధిలోని గౌతమ్‌నగర్, స్వామివివేకానంద నగర్, పటేల్ నగర్, నవనిర్మాణ్ నగర్, పద్మాలయ అంబేద్కర్ నగర్, జ్ఞానిజల్‌సింగ్ నగర్‌లలో ఓటర్లను కలుసుకొని బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి దానం నాగేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



ప్రచారంలో పాల్గొన్న మహిళలు

# అంబర్‌పేటలో బిజెపి విజయం ఖాయం: కేంద్ర మంత్రి

**హైదరాబాద్ నవంబరు 9 ప్రభాతవార్త**

అంబర్‌పేట నియోజకవర్గంలో బిజెపి విజయం తథ్యమని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అన్నారు. అంబర్‌పేట నియోజకవర్గం బిజెపి అభ్యర్థి సి.కృష్ణాయాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అంబర్‌పేటలో బిజెపి అభ్యర్థి కృష్ణాయాదవ్‌ను ఆశీర్వదించి భారీ విజయం అందించాలని విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేసినట్లయితే ఆది మజ్లిస్ పార్టీకి వేసినట్లేనన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బిజెపి వస్తుందితప్ప కాంగ్రెస్ ఏనాటికి రాదన్నారు.

**భార్యీ ర్యాలీగా కృష్ణాయాదవ్..**

గురువారం మధ్యాహ్నం నల్లకుంట రామాలయం ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం కార్యకర్తలు, నాయకులతో కలిసి భారీగా ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలి రావడంతో రోడ్లన్నీ కషాయం అయ్యాయి. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం కృష్ణాయాదవ్ మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి తనకు ఓటువేసి గెలిపించాలని తన పాదయాత్రలు పూర్తిగా విజయవంతం అవుతున్నాయని, ప్రజల స్పందన బాగుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు బ్రహ్మరథం పడుతున్నారని, తనను ఆహ్వానించి హారతులు పడుతున్నారని తెలిపారు. కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తామని అంతా ముక్తకంఠంతో చెప్పున్నారన్నారు. గతంలో ఎమ్మెల్యేగా తన హాయంలో, కిషన్‌రెడ్డి ఎమ్మెల్యేగా చేసిన హాయాంలోనే స్కూళ్లు, కమ్యూనిటీహాళ్లు, పార్కులు, రోడ్ల అభివృద్ధి జరిగాయని అన్నారు. కార్యక్రమంలో బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ డాక్టర్ గౌతంరావు, నల్లకుంట, కాచిగూడ కార్పొరేటర్లు వై.అమృత, కన్నె ఉమా రమేష్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు కన్నె రమేష్ యాదవ్, శ్యామ్‌రాజ్, జి.ఆనంద్‌గౌడ్, గోవర్ధన్ రెడ్డి, మధుసూదన్‌యాదవ్, చిట్టి శ్రీధర్ పాల్గొన్నారు.

**అంబర్‌పేట బిజెపి అభ్యర్థి కృష్ణాయాదవ్ నామినేషన్ దాఖలు**



నామినేషన్‌కు ర్యాలీగా బయలుదేరిన అంబర్‌పేట బిజెపి అభ్యర్థి కృష్ణాయాదవ్, చిత్రంలో గౌతంరావు, అమృత, కన్నె ఉమారమేష్‌యాదవ్ తదితరులు



రాజేంద్రనగర్ అసెంబ్లీ బిఆర్ఎస్ అభ్యర్థిగా తొలిసెట్ నామినేషన్‌ను ఆర్.ఓ మల్లయ్యకు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

## చేసిన అభివృద్ధి చూసి మరోమారు ఆశీర్వదించండి ప్రకాశ్‌గౌడ్

**నార్సింగి, నవంబర్ 9 ప్రభాతవార్త :** 15 సంవత్సరాల నుంచి రాజేంద్ర నగర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్దిని చూసి మరోమారు నన్ను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి టి.ప్రకాశ్‌గౌడ్ ప్రజలను కోరారు. గురువారం నియోజకవర్గంలోని మణికొండ, నార్సింగి, బండ్లగూడ మున్సిపల్ పరిధుల్లో, అత్తాపూర్, రాజేంద్రనగర్ డివిజన్లలో జోరుగా ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కుగ్రామాలుగా ఉన్న రాజేంద్రనగర్ నియోజకవర్గంను అంతర్జా తీయ సంస్థలకు ఆలవాలంగా తీర్చి దిద్దడం జరి గిందని వివరించారు. హైటెక్‌సిటీకి ధీటుగా కోకా పేట్, నార్సింగి, మంచిరేవుల గ్రామాలు అభి వృద్ధి చెందాయన్నారు. అంతర్జాతీయ ప్రమాణా లతో, వేలాది కోట్ల రూపాయలను వెచ్చించి రాజేంద్రనగర్ నియోజక వర్గంను అభివృద్ధి చేశామని తెలిపారు. తాగునీరు, భూగర్భ డ్రైనేజి వ్యవస్థ, అంతర్గతరోడ్లు, వీధిదీపాలు, పార్కులు, ఓపెన్ జిమ్‌లు, స్మశాన వాటికలు, నూతన పాఠశాల భవనాలు, అంగన్‌వాడీ, కమ్యూనిటీ భవనాలు నిర్మించి ప్రజల ఇబ్బందులను దూరం చేశామన్నారు. సమైక్య పాలనలో సంక్రాంతి వచ్చిందంటే చాలు మంచినీటి సరఫరా లేక, ట్యాంకర్ల వద్ద మహిళలు పోట్లాడుకునే వార న్నారు. ఇప్పుడు ఇంటింటికి కుళాయిల ద్వారా సురక్షితమైన మంచినీటిని సరఫరా చేయిస్తున్నా మని, వందల కిలోమీటర్ల భూగర్భ డ్రైనేజి వ్యవస్థను నిర్మించామని, సీసీ రోడ్లు వేశామని వివరించారు. 15.ఏళ్లలో నేను చేసిన అభివృద్ధి కళ్లముందే కనిపిస్తుందని, దాన్ని మరింత ముం దుకు తీసుకెళ్లేందుకు మరోమారు నాకు అండగా నిలువాలని, ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని ప్రకాశ్‌గౌడ్ ఓటర్లను కోరారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి కుల,మత, పార్టీల బేధాలు చూపకుండా ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మీ, కేసీఆర్ కిట్లు, రైతు బంధు, రైతు భీమా, సీఎం సహాయ నిధి పతకాలు వర్తింపచేశానని తెలిపారు. నేను ఏ గ్రామానికి, కాలనీకి, బస్తీకి వెళ్లినా ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా, అసత్య ప్రచారం చేసినా ప్రజలు నా పక్షాన్నే ఉన్నారని, గెలుపు కోసం కాకుండా, మెజారిటీని పెంచుకునేందుకే ప్రచారం చేస్తున్నామని ప్రకాశ్‌గౌడ్ స్పష్టం చేశారు.

## రైతాంగ ప్రతిఘటనా పోరాట నిర్మాత చంద్ర పుల్లారెడ్డి

**చిక్కడపల్లి, నవంబరు 9ప్రభాతవార్త:** గోదావరిలోయ రైతాంగ ప్రతిఘటనా పోరాట నిర్మాత చంద్ర పుల్లారెడ్డి అని వక్తలు పేర్కొన్నారు. గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సిపిఐ(ఎంఎల్)రాంచంద్రన్ తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో జరిగిన సభలో ప్రసంగించారు. గోదావరిలోయ ప్రతిఘటనా పోరాటాలు చేయాలని, వర్ధిల్లాలి, వర్గ-కుల నిర్మూలనా పోరాటాలు, మార్క్సిజం, లెనినిజం మావో ఆలోచనా విధానం, నూతన ప్రజాస్వామిక విప్లవం పురోగమించాలన్నారు. నిజామ్ కళాశాల ప్రొఫెసర్ ఆరుట్ల జానకీరెడ్డి, తెలంగాణ రైతుకూలి సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎల్లుట్ల ఉపేందర్, సిపిఐ(ఎంఎల్) రామచంద్రన్ రాష్ట్రనాయకులు (తెలంగాణ) ఎల్లుట్ల మల్లేష్, పివైఎఫ్ రాష్ట్ర కన్వీనర్(తెలంగాణ) భానుప్రసాద్, పీడీఎస్‌యు రాష్ట్ర నాయకులు(తెలంగాణ) మధు, పీడీఎస్‌యు జంటనగరాల అధ్యక్షుడు సతీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడారు. భారత విప్లవం కోసం అమరవీరులు తమ రక్తాన్ని ధారపోశారని, అసమాన త్యాగాలు చేశారని, వారి త్యాగాలు ఎన్నటికి వృధాపోవలని, విప్లవం తప్పక జయిస్తుందని, ఫలితంగా అమరవీరుల త్యాగాలు తప్పక ఫలిస్తాయన్నారు. పోరాట వారసత్వావన్ని మరింత పదునెక్కిస్తూ ఉద్యమించి అమరులైన విప్లవ వీర యోధులకు నివాళులు అర్పిస్తూ నవంబరు 30వ తేదీ వరకు అమరవీరుల వర్ధంతి సభలను గ్రామగ్రామాన నిర్వహించబోతున్నట్లు వివరించారు.

# నువ్వా నేనా అంటున్న బిజెపి-బిఆర్ఎస్-కాంగ్రెస్

**పోటా పోటీగా ర్యాలీలు, నామినేషన్లు**

**ముషీరాబాద్, నవంబర్ 9, ప్రభాతవార్త:** ముషీరాబాద్ నియోజకవర్గంలో ప్రధాన పార్టీల నామినేషన్ల పర్వం నువ్వా నేనా అన్నట్లు జోరుగా ర్యాలీలలతో గురువారం పూర్తి అయ్యాయి. ఈనెల 3 నుండి ప్రారంభం అయిన నామినేషన్లు 10వ తారీఖుతో ముగుస్తూ ఉండటంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు పోటాపోటీగా గురువారంతో నామినేషన్లు పూర్తి చేశారు. బుధవారం ఏకాదశి రోజు కలిసి వస్తుందనే ఆశతో కాంగ్రెస్ అభ్యర్థి మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్ బుధవారం అడిక్‌మెట్ హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించి అనంతరం అక్కడ నుండి ర్యాలీ నిర్వహించి, ముషీరాబాద్ ఆర్ఓ కార్యాలయంలో నామినేషన్ వేసిన సంగతి తెలిసినదే. అదే క్రమంలో గురువారం బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముషీరాబాద్ మహంకాళి దేవాలయంలో పూజలు నిర్వహించి, అనంతరం ర్యాలీగా బయల్దేరి ముషీరాబాద్ ఆర్ఓ కార్యాలయంలో నామినేషన్ వేశారు. పెద్ద ఎత్తున వేలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకుల ఆట పాటలతో, డప్పుల మోతలతో జోరుగా సాగిన ఈ ర్యాలీలో రాంనగర్ మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎడ్ల హరిబాబు యాదవ్ పాల్గొన్నారు. ఇటీవల పార్టీలో గుర్తింపు ఉండటం లేదని అసంతృప్తిగా ఉన్న వి.శ్రీనివాసరెడ్డి, ఎడ్ల హరిబాబుయాదవ్, ఎం.ఎన్.శ్రీనివాసరావు తదితరులు ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉంటున్నారు. ఈ నేపధ్యంలో ముషీరాబాద్‌పై దృష్టి సారించిన బీఆర్ఎస్ అధిష్టానం అసంతృప్తులను పార్టీ కార్యాలయానికి పిలిపించి బుజ్జగించినట్లు, దాని ఫలితంగా నామినేషన్‌లో వారు ముఠా గోపాల్ వెన్నంటే ఉన్నప్పటికీ ఎంఎన్ శ్రీనివాసరావు జాడ మాత్రం కానరాలేదు. ఎంఐఎం కార్పొరేటర్ గౌసుద్దీన్ సైతం ముఠా గోపాల్ మెడలో ఎంఐఎం కండువా వేసి, మద్దతుగా ర్యాలీలో పాల్గొనటం విశేషం.

బీజేపీ ముషీరాబాద్ అభ్యర్థి పూస రాజు నామినేషన్ కూడా గురువారం పూర్తయింది. గురువారం ఉదయం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్‌లతో కలిసి అడిక్‌మెట్ ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం నామినేషన్ ర్యాలీ నిర్వహించారు. ఈ నామినేషన్ ర్యాలీలో ముషీరాబాద్ కార్పొరేటర్ ఎం.సుప్రియానవీన్‌గౌడ్, గాంధీనగర్ కార్పొరేటర్ ఏ.పావని వినయ్, కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీలు వందలాది మంది మహిళలతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం ముషీరాబాద్ ఆర్వో కార్యాలయంలో లక్ష్మణ్, రాంనగర్ కార్పొరేటర్ రవిచారి, బీజేపీ నాయకులు రమేష్‌రాం, బీజేవైఎం నాయకులు శివాజీ లతో కలిసి పూసరాజు నామినేషన్ వేశారు.

గెలుపుపై ధీమా: ముషీరాబాద్‌లో బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఎవరికి వారే మాదే గెలుపు అంటూ ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌తో విసిగిపోయిన తెలంగాణ ప్రజలు బీజేపీని కోరుకుంటున్నారని, త్వరలో తెలంగాణలో బీజేపీ నుండి బీసీ అభ్యర్థి సీఎంగా ప్రమాణం చేస్తారని లక్ష్మణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయని ముఠా గోపాల్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్‌నే కోరుకుంటున్నారని, త్వరలో మూడవసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణం చేయటం ఖాయమని అన్నారు.

# న్యాయవ్యవస్థ పట్ల ప్రతి ఒక్కరిలో అవగాహన అవసరం

## లోకాయుక్త జస్టిస్ సి.వి.రాములు

**చిక్కడపల్లి, నవంబరు 9 ప్రభాతవార్త:**

న్యాయవ్యవస్థ పట్ల ప్రతి ఒక్కరిలో అవగాహన చాలా అవసరమని లోకాయుక్త జస్టిస్ సీవీ.రాములు అభిప్రాయపడ్డారు. గురువారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.లా కళాశాల ఆధ్వర్యంలో లీడ్ ఇండియా, నల్సా సహకారంతో 'పౌరుడు-సెంట్రిక్ గవర్నెన్స్-పారదర్శకత అవసరం-ముందున్న సవాళ్ళు, స్ట్రాటజీల సంస్కరణల-హైబ్రీడ్ మోడ్' అంశంపై మూడు రోజుల అంతర్జాతీయ సెమినార్‌లో భాగంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జస్టిస్ సీవీ.రాములు మాట్లాడారు. పరిపాలన విధివిధానాలలో లోటుపాట్లను సంస్కరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సీనియర్ సివిల్ జడ్జ్, డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి కళార్చన గోగి మాట్లాడుతూ ప్రస్తుతమున్న తరుణంలో వస్తున్న సాంకేతికపరంగా వస్తున్న మార్పుల ప్రభావం వల్ల పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారం చాలా అవసరమని అన్నారు. ఈ విషయంలో విలువైన సమాచారాన్ని న్యాయవిద్య అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులతో పంచుకున్నారు. తెలంగాణ రాష్ట్ర మానవహక్కుల కమిషన్ కార్యదర్శి డాక్టర్ విధ్యాధర్ భట్, పెండేకంటి లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.అరవింద సమాచార హక్కు చట్టంలోని సవాళ్ళు, వాటి ఆవశ్యకత, ఆచరణ అమలు అంశాల గురించి విలులైన సలహాలను విద్యార్థులకు అందించారు.

అంతర్జాతీయ సెమినార్‌కు దేశంలోని వివిధ రాష్ట్రాలనుంచి పెద్దసంఖ్యలో ప్రత్యక్షంగా పరోక్షంగా హాజరై తమ విలువైన అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రొఫెసర్ ప్రభంజన్‌యాదవ్ తమతమ అభిప్రాయాలను వివరించారు. టి.అపర్ణ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థల డైరెక్టర్లు డాక్టర్ రిషికాంత్, డాక్టర్ రత్న, సంయుక్త కార్యదర్శి పి.వి.రమణకుమార్, లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సృజన, అధ్యాపక బృందం సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బిజెపి కౌన్సిలర్లు

**- కౌన్సిలర్ల చేరికలో క్రియాశీలకంగా పనిచేసిన బిఆర్ఎస్ నేతలు**

**నార్సింగి, నవంబర్ 9 ప్రభాతవార్త :** గండిపేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా, సీనియర్ నేత గొల్ల నాగేష్ యాదవ్, నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ చైర్మన్ గొర్ల వెంకటేష్ 'హదవ్‌ల నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ ఉషారాణి బిఆర్ఎస్‌లో చేరారు. ఆమెకు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ గులాబీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ నాయకులు ఇప్పటికే ఓ దఫా ప్రచారంను పూర్తి చేసి ప్రత్యర్థులకు అందనంత ముందున్నారు. ప్రత్యర్థులు సర్దుకునే లోపే కాంగ్రెస్, బిజెపి, ఎంఐఎం పార్టీలకు చెందిన నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్పోరేటర్లు, కౌన్సిలర్లను బిఆర్ఎస్‌లో కలిపేసుకుంటున్నారు. ఈ సందర్భంగా నర్సిహ్మా, నాగేష్ యాదవ్‌లు మాట్లాడుతూ గండిపేట మండలం నుంచి బిఆర్ఎస్‌కు భారీ మెజారిటీని ఇస్తున్నామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి పతకాలతో లబ్దిపొందుతున్న ప్రజలంతా కారు గుర్తుకు ఓటేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఏ ఇంటికి వెళ్లినా బిఆర్ఎస్ గెలుపులో మేము సైతం భాగస్వాములం అవుతామని హామీనిస్తున్నారని వివరించారు. బిఆర్ఎస్‌లో చేరిన కౌన్సిలర్ ఉషారాణి మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్దిని చూసి కాంగ్రెస్‌ను వీడి బిఆర్ఎస్‌లో చేరానని తెలిపారు. ఇక నుంచి బిఆర్ఎస్ ఏ కార్యక్రమం చేయాలని ఆదేశించినా దాన్ని విజయవంతం చేసేందుకు రేయింబవళ్లూ కష్టపడుతానని పేర్కొన్నారు. నాలుగోసారి ఎమ్మెల్యేగా ప్రకాశ్‌గౌడ్ భారీ మెజారిటీతో గెలుస్తున్నారని, ఆయన గెలుపును ఎవరూ అడ్డుకోలేరని తెలిపారు.

**మణికొండలో :** మణికొండ మున్సిపల్ బిజెపి కౌన్సిలర్ వల్లభనేని హైమాంజలి అనిల్ కుమార్, తన అనుచరగణంతో కలిసి గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ఈమెకు గులాబీ కండువాను కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈమెను బిఆర్ఎస్‌లో చేర్చుకోవడంలో మణికొండ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, అధ్యక్షులు బుద్దోలు శ్రీరాములు క్రియాశీలకంగా పని చేశారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల నుంచి కౌన్సిలర్లను బిఆర్ఎస్‌లో చేర్పించిన నాయకులందరిని ఎమ్మెల్యే అభినందించారు.

## ప్రజలే నా బలం.. నా బలగం : శ్రీశైలంగౌడ్

**జీడిమెట్ల, నవంబర్ 9, ప్రభాతవార్త :**

కుత్బుల్లాపూర్ ప్రజలే తన బలమని, బలగమని ప్రజల అండదండలతోనే కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థిగా నేడు నామినేషన్ వేస్తున్నానని తెలిపారు. ఉదయం 9 గంటలకు గాజులరామారం చిత్తారమ్మ తల్లి ఆశీస్సులు తీసుకుని, భారీ బైక్ ర్యాలీగా కుత్బుల్లాపూర్ ఎన్నికల అధికారి కార్యాలయానికి చేరుకొని బిజెపి జనసేన కార్యకర్తలతో కలిసి నామినేషన్ దాఖలు చేయడం జరుగుతుందని తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నలుమూలల నుండి పెద్దఎత్తున ప్రజలు, భారతీయ జనతా పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు నామినేషన్ కార్యక్రమానికి హాజరై, తనను ఆశీర్వదించాలని కూన శ్రీశైలంగౌడ్ కోరారు.


**IN THE COURT OF HON'BLE ADDL JUNIOR CIVIL JUDGE CUM-VII MM, RANGA REDDY DISTRICT. AT: HAYATHNAGAR**
**O.S. NO. 194 OF 2023**

Between:
1. HASEENA, Wo. Late shaik khasim vali, Aged about 42 Years, Occ: Housewife, R/o. Plot no.102/1, Jnnurm colony, Kavadpalli, Abulla purmet Mandal, Ranga Reddy District.
2. AFREEN SHAIK, D/o Late Shaik khasim vali, Aged about 22 years, Occ: Housewife. R/o. 3-17-187/541, Nallabanda Street, Giddalur, Prakasham District Andhra Pradesh.
3. SHAIK ALLAHBAKASH, S/o Late Shaik khasim vali, Aged about 19 years, Occ- Student Rlo H.NO. 2-2-115/41, Pochamma Basthi, Amberpet, Hyderabad.
...PLAINTIFFS

AND

1. The TAHSILDAR, Abdullapurmet Mandal, Ranga Reddy District
2. ALL CONCERNED
...DEFENDANTS

**NOTICE**

Please take Notice, that the above case is filed by the plaintiffs against Defendants for suit for Declaration to Declare the plaintiffs as legal heirs of the deceased late Shaik Khasim Vali, S/o Shaik Thummali, vide O.S.No. 194 of 2023 and the same stands posted on **24.11.2023 at 10:30 am** for your appearance either by you personally or through your counsel on the above said date before Hon'ble Addl Junior Civil Judge cum VII MM, Ranga Reddy District, At: Hayathnagar and otherwise the case will be decided as per law. Hence this Notice.

**SUIT SCHEDULE PROPERTY**

That the suit scheduled property is to the extent of Eastern Part of Plot No. 467 Admeasuring 112.65 Sy yds and Western part (East Side ) Plot No. 467 Admeasuring 37.5 Sy yds together 150 Sy yds or 125.41 Sy.Mts out of 225 Sy.yds in Sy.Nos. 60, 74, 75 & 76. Situated at Munuganoor Village Abdullapurmet Mandal, Under turkayamyal Municipality, Ranga reddy District, having boundaries, NORTH : 30 Feet Wide Road, SOUTH : PLOT No 468, EAST : 30 Feet Wide Road. WEST : Plot no. 447 Western Part (West Side).

[By Order of the Court]
**MOHAM MED ZUBAIR AKRAM**
Advocate,



**IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD**
**O.S.NO. 1402 OF 2017**

Between:CANARA BANK(e-synd bank) Rep. by its Authorized Officer, Hyderabad. Plaintiff
And
K. BHOOM REDDY .. Defendant
To,
KONDA BHOOM REDDY,C/o BAL REDDY, H.No: 28-9915,SAIBABA NAGAR, JEEDIMETLA,RANGA REDDY.
ALSO AT
KONDA BHOOM REDDY,H.No: 28-99-4A, ANJI REDDY BASTHI,SAIBABA NAGAR, IDA JEEDIMETLA,QUTHBULLAHPUR, RANGA REDDY. Defendant

Please take notice that the Plaintiff has filed the above suit for recovery and the same is coming for your appearance on 16.11.2023. You are hereby directed to appear before the Hon'ble V Senior Civil Judge, City Civil Court at Hyderabad either in person or through Advocate on 16.11.2023 at 10.30 A.M.,failing which the matter will be decided in your absence.

//BY ORDER OF THE HON'BLE COURT//
M.V. KINI & Co.,
Advocates & Solicitors,
Office at H.No.1-8-308/5/1,No 301 & 302, 3 rd Floor, Patigadda,Begumpet, Hyderabad - 500 016.


**అజారుద్దీన్‌కు మద్దతుగా ఎమ్ఐఎం ఇలాఖాలో భారీ ర్యాలీ**

**ఫిల్మ్‌నగర్, నవంబర్ 9, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి మహమ్మద్ అజారుద్దీన్‌కు మద్దతుగా గురువారం షేక్‌పేట్ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకుల కంది రాఘవరెడ్డి ఆధ్వర్యంలో 300బైక్‌లతో బంజారాహిల్స్‌లోని రోడ్ నెంబర్ 2లో షేక్‌పేట్ తహసిల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిందాబాద్, రాహుల్‌గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి, రేవంత్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు ఇచ్చారు. అనంతరం కంది రాఘవరెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజవకర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ అజారుద్దీన్ విజయం తథ్యమన్నారు. షేక్‌పేట్ డివిజన్‌లో ఎంఐఎం అభ్యర్థిగా ఆ పార్టీ కార్పొరేటర్ పోటీలో ఉన్నప్పటికీ అజారుద్దీన్‌కే మెజార్టీ ఓట్లు వస్తాయని రాఘవరెడ్డి స్పష్టం చేశారు.


**IN THE COURT OF THE XXVI CHIEF JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD.**
**O.P. No. 31 OF 2023**

Between:
Smt. KULDIP KAUR ...Petitioner
AND
ALL CONCERNED AND TWO OTHERS ...Respondents
To
ALL CONCERNED

**COURT NOTICE**

That the petition filed by the above named petitioner U/Sec. 8(2) & 29 of the Guardians & Wards Act, 1890 seeking to appoint her as Guardian of her minor son Naley sm Angad Rao and also permission to accord permission to sell, convey and transfer the undivided 27.88 Sq.Yards of land out of total land of 162 Sq.Yards (along with undivided 296.66 Sq.Ft of constructed plinth area in ground and the 1st floors) possessed by Master SM Angad Rao (i.e.. 1/3rd share out of 50% share of Late SM Rakesh Rao in the petition schedule property) belonging to the minor son Sri. SM Angad Rao to Sri. Vamshi C pursuant to the agreement of sale Dt. 20-10-2022 and that the Hon'ble Court was pleased to order for show cause publication of notice in the daily newspaper. Any concerned person or persons claiming right in the below schedule property belong to the minor may present before above court on the 17th day of November, 2023 at 10.30 AM along with related documents or else this Hon'ble Court may take appropriate steps for further proceedings, as per law.

**SCHEDULE OF PROPERTY**

All that Semi finished house in the Residential property bearing Municipal No.1-8-1/81, admeasuring 162 Sq.Yards or 136.08 Sq.Mtrs, with a built up area of 851 Sq.Feet in Ground Floor and 929 Sq.Feet in 1st floor (RCC) situated at Surya Nagar, Chikkadpally, Hyderabad, Telangana State, and bounded by (PTI No.1090129540): **North:** 30' Wide Road; **South:** 12' Road; **East:** H.N0.1-8-1/80; **West:** H.No.1-8-1/82.

//BY ORDER OF THE HON'BLE COURT//
**M/s. Rao & Associates, Advocates**
**M. Venkateswer Rao**
Office: 16-11-16/86, 1st Floor, Sripuram Colony, Malakpet, Hyderabad-500036.
**Mobile: 9394552685**
**Mail: mvrao63@gmail.com**



**బహిరంగ ప్రకటన**

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా **శ్రీ లింగాల రవీందర్ తండ్రి లింగాల ఆశయ్య,** నివాసం ఇం.నం. 2-19-59/136, సీతారామ కాలనీ, కళ్యాణపురి, ఉప్పల్, కె.వి.రంగారెడ్డి, ఉప్పల్, తెలంగాణ-500039 నివాసి పెద్ద అంబర్‌పేట సబ్-డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్, పాస్మక్తు గ్రామ పంచాయతీ క్రింద రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, పాస్మక్తు గ్రామం వద్ద Sq.లో ఉన్న 130 చ.గజాలు లేదా 108.69 మీటర్లు విస్తీర్ణం, సర్వే నం.443 పార్ట్, ప్లాట్ నం.50 కలిగిన భూమి మొత్తం అంతకూ తానే సంపూర్ణ యజమాని ఏరియా స్వాధీనకర్తగా పేర్కొంటూ ప్రకటిస్తున్నారు. మరియు వారు సదరు ఆస్తి సేల్ డీడ్ డాక్యుమెంట్ నం.7782/2007, తేది: 25.06.2007 అయిన దాని పైన పేర్కొన్న ఆస్తి యొక్క ఆ ప్రియర్ సేల్ డీడ్ పోగొట్టుకొన్నట్లు ప్రకటిస్తున్నారు.

సదరు డాక్యుమెంట్లు దొరికినవారు, 7 రోజులలోగా ఈ దిగువ సంతకందారుని సంప్రదించవచ్చును మరియు వాటిని స్వాధీనపరచ కోరుతున్నాము. ఏదైనా సంస్థ/ఏవరైనా వ్యక్తి/లు/ బ్యాంక్/లు/ఆర్థిక సంస్థలు పైన పేర్కొన్న సదరు ఆస్తికి సంబంధించి ఏమైనా అభ్యంతరాలు, క్లైమ్, హక్కు, ఆసక్తి, ఏవిధమైన స్వభావం గల వివాదం అయినా అతడు/ఆమె/వారు ఈ ప్రకటన ప్రచురింపబడిన తేదీ నుండి ఏడు (7) రోజులలో అతని యొక్క/ఆమె యొక్క/వారి అభ్యంతరం క్లైమ్, హక్కు, ఆసక్తి/వివాద వివరాలతో వాటిని నిరూపించగల డాక్యుమెంటరీ నిరూపణలతో దిగువ సంతకందారుని సంప్రదించవలెను. విఫలమైతే నా క్లైంట్ ఎటువంటి అభ్యంతరాలు/ క్లైమ్‌లు/ఎవరి యొక్క వివాద వివరాలు/ వ్యక్తి/లు ఎవరి నుంచి ఏమీ లేవని నిర్ధారించి మరియు తర్వాతి క్లైమ్‌లు లేదా వివాదాలు ఏమీ పరిగణించడం జరగదని తెలియజేస్తున్నాను.

**ప్రసాదరావు అప్కారి,** న్యాయవాది
ఫ్లాట్ నం.103, కృష్ణారెడ్డి విల్లా, బ్లాక్-B, ఇ.నం.1-11-271/D1/1038, గగన్‌విహార్ కాలనీ, భగవంతపురం, బేగంపేట, హైదరాబాద్,
ఇ-మెయిల్: advprasada.apkari@outlook.com
మొబైల్: 9582795964, 8106795964, 040-35941590



**బహిరంగ ప్రకటన**

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా **శ్రీ ఉయ్యూరు ప్రియాంక రెడ్డి తండ్రి వి. మురళి రామ మోహన్ రెడ్డి,** నివాసం ప్లాట్ నం.320, బమ్మా తాతాయ్య బిల్డింగ్స్, డొయెన్స్ టౌన్‌షిప్, శేరిలింగంపల్లి, లింగంపల్లి, రంగారెడ్డి 500019, రంగారెడ్డి జిల్లాలోని శేరిలింగంపల్లి మునిసిపాలిటీ మరియు మండలం, కొండాపూర్ గ్రామం వద్ద ఉన్న సర్వే నం.6/పార్ట్‌లో "విజేతా మిడాస్ టచ్"గా తెలిసిన (5324 చ.గజాలలోని) 80 చ.గజాల కొలత కలిగిన అవిభజ్యవాటా భూమితోసహా (కామన్ ఏరియా ఒక కార్ పార్కింగ్ కలుపుకొని) 2445 చ.అడుగుల విస్తీర్ణం, 6వ అంతస్తు పై ఫ్లాట్ నం.603 మొత్తం అది అంతకూ తానే సంపూర్ణ యజమాని మరియు స్వాధీనదారునిగా తెలియజేస్తూ ప్రకటిస్తున్నారు మరియు సదరు పేర్కొన్న ఆస్తికి చెందిన 16.10.2014 తేదీ గల గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నం.4074/2014 మరియు టైటిల్ డీడ్ డాక్యుమెంట్ నం. 2495/2022 తేది: 11.02.2022 యొక్క మెమోరాండం ఆఫ్ డిపాజిట్ యొక్క రిలీజ్ ఆ పేర్కొన్న ఆస్తి యొక్క ప్రియర్ గిఫ్ట్ డీడ్ మరియు టైటిల్ డీడ్స్ యొక్క రిలీజ్ ఆఫ్ మెమోరాండం ఆఫ్ టైటిల్ డీడ్స్ పోగొట్టుకొన్నట్లు ప్రకటిస్తున్నాము.

సదరు డాక్యుమెంట్లు దొరికినవారు, 7 రోజులలోగా ఈ దిగువ సంతకందారుని సంప్రదించవచ్చును మరియు వాటిని స్వాధీనపరచ కోరుతున్నాము. ఏదైనా సంస్థ/ఏవరైనా వ్యక్తి/లు/ బ్యాంక్/లు/ఆర్థిక సంస్థలు పైన పేర్కొన్న సదరు ఆస్తికి సంబంధించి ఏమైనా అభ్యంతరాలు, క్లైమ్, హక్కు, ఆసక్తి, ఏవిధమైన స్వభావం గల వివాదం అయినా అతడు/ఆమె/వారు ఈ ప్రకటన ప్రచురింపబడిన తేదీ నుండి ఏడు (7) రోజులలో అతని యొక్క/ఆమె యొక్క/వారి అభ్యంతరం క్లైమ్, హక్కు ఆసక్తి/వివాద వివరాలతో వాటిని నిరూపించగల డాక్యుమెంటరీ నిరూపణలతో దిగువ సంతకందారుని సంప్రదించవలెను. విఫలమైతే నా క్లైంట్ ఎటువంటి అభ్యంతరాలు/ క్లైమ్‌లు/ఎవరి యొక్క వివాద వివరాలు/వ్యక్తి/లు ఎవరి నుంచి ఏమీ లేవని నిర్ధారించి మరియు తర్వాతి క్లైమ్‌లు లేదా వివాదాలు ఏమీ పరిగణించడం జరగదని తెలియజేస్తున్నాను.

**ప్రసాదరావు అప్కారి,** న్యాయవాది
ఫ్లాట్ నం.103, కృష్ణారెడ్డి విల్లా, బ్లాక్-B, ఇ.నం.1-11-271/D1/1038, గగన్‌విహార్ కాలనీ, భగవంతపురం, బేగంపేట, హైదరాబాద్,
ఇ-మెయిల్: advprasada.apkari@outlook.com
మొబైల్: 9582795964, 8106795964, 040-35941590



**IN THE COURT OF HON'BLE XI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: SECUNDERABAD**
**O.S.NO. 946 OF 2023**

Between:
Sri. Pankaj Maloo and others ....Plaintiffs
AND
The Mandal Revenue Officer Secunderabad Mandal, & others. ...Defendants
To
All concerned,

Please take notice that in the above suit filed by the Plaintiffs against the Defendants seeking a relief to declare that the Plaintiff No.1 is the son and Plaintiff Nos.2 & 3 are the daughters who are the only legal heirs and representatives of the deceased Late Smt. Pushpa Devi Maloo who died on 10/10/2021 and Late Sri. Jaichand Lal Maloo who died on 01/04/2023 for legal status only and the same stands posted to **04/12/2023 at 10:30 AM** for appearance. If any person/s have any kind of objection whatsoever may appear on the said date. In default of your appearance either in person or through your counsel the matter will be heard and decided exparte.

(By order of the court)
**R.K.SUDHIR KUMAR**
42, West Marredpally, Advocate
Secunderabad – 500026
**Ph: 040-27800671**



**IN THE COURT OF THE HON'BLE IV ADDL DISTRICT JUDGE, R.R. DISTRICT AT L.B.NAGAR**
**I.A.NO.337 OF 2022**
**IN**
**OS.NO.269 OF 2022**

Between:
Anuradha @ G.Kavya and another ....Petitioner/Plaintiff
AND
Tirupathi Eshwaramma & Others ...Respondents/Defendants
To
7. M/s. Arete Real Estate Developers Private Limited,Rep by its authorized representative, Sri. Rama Krishna Kaza,S/o. Narayan Rao Kaza, Aged: 50 Years, Occ: Service,Office at: Plot No.21, Banjarahills, Hyderabad.34.

Please take Notice that the above suit was filed for Partition and separate Possession in respect of Agriculture land admeasuring Ac.16-36 Gts, in Sy.No.609 Part, situated at Nadargul Village, Balapur Mandal, R.R.District against you many times notices sent to you and same were returned unserved hence the Hon'ble Court was pleased to order publication of summons to you through the Publication and posted the matter on 01-12-2023. You are made as Respondent 7 in the above suit as such you may appear before above mentioned Hon'ble court on **01-12-2023 at 10.30 a.m**. in person or through your counsel, failing which the matter will be decided as per law.

(By Order of the Hon'ble Court)
**P.CHANDRASEKHAR,**
**J.SRINIVAS YADAV.**
Advocates
Having Office at Flat No.G-1, Laxmi Residency Barkapura, Hyderabad.**(M)9848933667.**



**IN THE COURT OF THE HON'BLE IV ADDL DISTRICT JUDGE, R.R. DISTRICT AT L.B.NAGAR**
**OS.NO.269 OF 2022**

Between:
Anuradha @ G.Kavya and another ....Plaintiff
AND
Tirupathi Eshwaramma & Others ...Defendants
To
7. M/s. Arete Real Estate Developers Private Limited,Rep by its authorized representative, Sri. Rama Krishna Kaza,S/o. Narayan Rao Kaza, Aged: 50 Years, Occ: Service,Office at: Plot No.21, Banjarahills, Hyderabad.34.

Please take Notice that the above suit was filed for Partition and separate Possession in respect of Agriculture land admeasuring Ac.16-36 Gts, in Sy.No.609 Part, situated at Nadargul Village, Balapur Mandal, R.R.District against you many times notices sent to you and same were returned unserved hence the Hon'ble Court was pleased to order publication of summons to you through the Publication and posted the matter on 01-12-2023. You are made as Defendant 7 in the above suit as such you may appear before above mentioned Hon'ble court on **01-12-2023 at 10.30 a.m**. in person or through your counsel, failing which the matter will be decided as per law.

(By Order of the Hon'ble Court)
**P.CHANDRASEKHAR,**
**J.SRINIVAS YADAV.**
Advocates
Having Office at Flat No.G-1, Laxmi Residency Barkapura, Hyderabad.**(M)9848933667.**



**IN THE COURT OF THE HON'BLE IV ADDL DISTRICT JUDGE, R.R. DISTRICT AT L.B.NAGAR**
**I.A.NO.336 OF 2022**
**IN**
**OS.NO.269 OF 2022**

Between:
Anuradha @ G.Kavya and another ....Petitioner/Plaintiff
AND
Tirupathi Eshwaramma & Others ...Respondents/Defendants
To
7. M/s. Arete Real Estate Developers Private Limited,Rep by its authorized representative, Sri. Rama Krishna Kaza,S/o. Narayan Rao Kaza, Aged: 50 Years, Occ: Service,Office at: Plot No.21, Banjarahills, Hyderabad.34.

Please take Notice that the above suit was filed for Partition and separate Possession in respect of Agriculture land admeasuring Ac.16-36 Gts, in Sy.No.609 Part, situated at Nadargul Village, Balapur Mandal, R.R.District against you many times notices sent to you and same were returned unserved hence the Hon'ble Court was pleased to order publication of summons to you through the Publication and posted the matter on 01-12-2023. You are made as Respondent 7 in the above suit as such you may appear before above mentioned Hon'ble court on **01-12-2023 at 10.30 a.m**. in person or through your counsel, failing which the matter will be decided as per law.

(By Order of the Hon'ble Court)
**P.CHANDRASEKHAR,**
**J.SRINIVAS YADAV.**
Advocates
Having Office at Flat No.G-1, Laxmi Residency Barkapura, Hyderabad.**(M)9848933667.**

# నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయం ఖాయం : మల్‌రెడ్డి

## భారీ ర్యాలీతో నామినేషన్‌కు తరలిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు



ఎన్నికల కేంద్రంలో నామినేషన్ దాఖలు చేస్తున్న మల్‌రెడ్డి రంగారెడ్డి



మల్‌రెడ్డి రంగారెడ్డి నామినేషన్‌కు తరలివెళ్తున్న పెద్దఅంబర్‌పేట నాయకులు

**తుర్కయాంజాల్, హయత్‌నగర్, నవంబరు 9 ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి గురువారం పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలతో తరలివెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. రంగారెడ్డి నామినేషన్‌కు మల్‌రెడ్డి రంగారెడ్డి నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా తుర్కయంజాల్, పెద్దఅంబర్‌పేట, ఆదిబట్ల మున్సిపాలిటీలతోపాటు అబ్దుల్లాపూర్‌మెట్ మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు భారీగా కార్లు, బైక్ ర్యాలీ నిర్వహించి తొర్రూర్‌లోని క్యాంపు కార్యాలయానికి కార్యకర్తలు, నాయకులు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తల నినాదాలతో ప్రాంతమంతా దద్దరిల్లింది. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలిపిస్తే పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తామని ఆ గ్యారంటీ పథకంతో తెలంగాణ సంక్షేమ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, అందుకే ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి చేయి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు గ్యారాల శ్రీనివాస్‌గౌడ్, పందుగుల జయశ్రీరాజు, సిద్ధంకి కృష్ణారెడ్డి, పసుల రాజేందర్, సుప్రసేనారెడ్డి, నాయకులు సుప్రసేనారెడ్డి, భాస్కర్‌రెడ్డి, హేమంత్ కుమార్‌చారి, రవీందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, హరీష్ పాల్గొన్నారు.

# ఎల్.బి.నగర్‌లో మొత్తం 34 నామినేషన్లు దాఖలు

## సుధీర్‌రెడ్డి, మధుయాష్కిలతో పాటు మరో 12 మంది నామినేషన్లు




ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలను పంకజకు అందజేస్తున్న దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మధుయాష్కిగౌడ్

**ఎల్‌బినగర్, నవంబరు 9 ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికలలో తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు అభ్యర్థులు మంచి ముహూర్తాన్ని చూసుకొని నామినేషన్లు వేస్తున్నారు. గత ఐదు రోజులుగా 20 నామినేషన్లు దాఖలుకాగా గురువారం మంచి రోజు కావడంతో ప్రధాన పార్టీలతో పాటు ఇతరులు మొత్తం 14 మంది తమ నామినేషన్లను దాఖలు చేశారు. దీంతో ఎల్బీనగర్ శాసనసభ ఎన్నికల కార్యాలయం వద్ద గురువారం హడావిడి నెలకొంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మధుసూదన్ అలియాస్ మధుయాష్కీగౌడ్, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మధుసూదన్ అలియాస్ మధుయాష్కిగౌడ్ తరపున ఒక సెట్టు, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తరఫున ఒక సెట్టు, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జనావత్ శ్రీరామ్, ఆల్‌ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీ అభ్యర్థిగా గిరిధర్ పోచంపల్లి, తెలంగాణ రాజ్య సమితి పార్టీ అభ్యర్థిగా రూపాణి లింగస్వామి, స్వతంత్ర అభ్యర్థులుగా సామ దేవేందర్‌రెడ్డి, జెల్ల నాగార్జున, అభిలాష్ తల్సూరి, శ్రీనివాస్‌రావు హజారీ, కెవిబి.వసంతరాయులు, షణ్ముఖచారి, హనుమంతు ఖత్రావత్ నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు ఎల్బీనగర్ శాసనసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పంకజ తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 34నామినేషన్లు దాఖలు అయినట్లు పంకజ వివరించారు.

## ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా బండారి లక్ష్మారెడ్డి నామినేషన్



బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న బండారి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, నవంబరు 9 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఉప్పల్ ఎన్‌జిఆర్‌ఐ వద్ద ఉన్న శ్రీ అభయాంజనేయస్వామిలో పూజలు నిర్వహించి అనంతరం సర్కిల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం మీడియాలో బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్‌లో బిజెపి, కాంగ్రెస్ పార్టీలను నమ్మి మోస పోవద్దని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరి అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఉప్పల్‌లో భారీ మెజార్టీలో విజయం సాధిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బిజెపి దొందు దొందే అన్నారు. ప్రజలు వారికి గుణపాఠం చెబుతారన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ హయాంలోనే రూ.2500 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మాజీ ఎంబిసి చైర్మన్ తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం

**సైదాబాద్, నవంబరు 9 ప్రభాతవార్త:** తెలంగాణాలో బిఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయం ఖాయమని సైదాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతరెడ్డి అన్నారు. మలక్‌పేట బిఆర్ఎస్ అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ మలక్‌పేటలో బిఆర్ఎస్ పార్టీ విజయ కేతనం ఎగురవేయనుందన్నారు.

## ఎల్‌బినగర్ నియోజక వర్గంలో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయం : సామ



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డి తదితరులు

**వనస్థలిపురం, అక్టోబర్ 9 ప్రభాతవార్త :** ఎల్బీనగర్ నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా బి.యన్.రెడ్డినగర్ డివిజన్ చౌరస్తాలో నిర్వహించిన పాదయాత్ర కార్యక్రమంలో ఎల్బీనగర్ శాసనసభ అభ్యర్థి సామ రంగారెడ్డి, డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగురవేయడం వేయడం ఖాయమని, ప్రజలంతా డబల్ ఇంజన్ సర్కార్ కోసం ఎదురుచూస్తున్నారని, సామ రంగారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని, ఇంటింటికి తిరిగి ప్రచారం చేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నవకిషోర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణవర్ధన్ రావు, చేనేత మోర్చా కన్వీనర్ రఘురాం నేత, నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, శంకరయ్యగౌడ్, నరసింహారెడ్డి, ముడుపు సందీప్‌రెడ్డి, మెట్టుపల్లి సంతోష్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ఆదిలక్ష్మి, భ్రమరాంభ, సంతోషి, సంధ్య, సుధా, దేవిక, ప్రసన్న, నాయకులు జైపాల్‌రెడ్డి, శ్రీధర్‌రావు, రవిశంకర్, శ్రీనివాస్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

## భారీ ర్యాలీతో తరలివెళ్లి నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కిగౌడ్



నామినేషన్ వేసేందుకు ర్యాలీగా వస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కిగౌడ్

**ఎల్‌బినగర్, నవంబరు 9 ప్రభాతవార్త:** ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీగౌడ్ గురువారం వేలాదిమంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీతో తన నామినేషన్ దాఖలు చేశారు. ఎల్బినగర్ కాంగ్రెస్ ఇంచార్జి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో హయాత్‌నగర్ నుంచి వేలాదిమంది నాయకులు కార్యకర్తలు మధ్య మధుయాష్కిగౌడ్ కొత్తపేటలోని ఎల్బీనగర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం వరకు తరలిరాగా అడుగడుగునా ప్రజలు నీరాజనం పలికారు. డప్పు వాయిద్యాల మధ్య నృత్యాలు చేస్తూ బాణాసంచా కాలుస్తూ ర్యాలీగా తరలిన మధుయాష్కిగౌడ్‌కు మార్గ మధ్యంలో గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాం, క్యూ న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్న, సేవాదల్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్, కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, సిపిఐ పార్టీ నియోజకవర్గ సెక్రటరీ శేఖర్‌రెడ్డి, కాంగ్రెస్, సిపిఐ పార్టీ రాష్ట్ర, నియోజకవర్గ, డివిజన్, అధ్యక్షులు, అనుబంధం సంఘల నాయకులు పాల్గొన్నారు.

## మహేశ్వరానికి సేవకునిగా వచ్చా...

### అండగా ఉండండి: కాంగ్రెస్ అభ్యర్థి కెఎల్‌ఆర్



కాంగ్రెస్‌లో చేరిన పోరెడ్డి పద్మా భాస్కర్‌రెడ్డిలకు కండువాలు వేసిన కెఎల్‌ఆర్

**సరూర్‌నగర్, నవంబర్ 9 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గానికి సేవకునిగా వచ్చా.. తనకు మద్దతు ఇచ్చి గెలిపించాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు. గురువారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, బడంగ్‌పేట్ మాజీ వైస్ ఛైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డిల ఆధ్వర్యంలో బడంగ్‌పేట్, మీర్‌పేట్ కార్పొరేషన్ల నుండి పలువురు ముఖ్య బిఆర్ఎస్ నాయకులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. జిల్లెలగూడనుండి స్వతంత్ర కార్పొరేటర్ పోరెడ్డి పద్మాభాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి పోరెడ్డి భాస్కర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సిద్దాల బాలప్ప, మాజీ ఎంపిటిసి సిద్దాల అండాలు బాలప్ప, గుర్రంగూడ నుండి సీనియర్ బిజెపి నాయకుడు జక్కిడి విష్ణువర్థన్‌రెడ్డి, జిల్లెలగూడ నుండి సీనియర్ బిఆర్ఎస్ నాయకులు సప్పిడి జంగారెడ్డి, రమేష్‌యాదవ్, దామోదర్‌రెడ్డి, జంగారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఆవుల సురేష్, రమేష్, కె.జగదీశ్, మిర్యాలభాస్కర్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ చేరారు. ఈ సందర్భంగా కెఎల్‌ఆర్ వారందరికీ కాంగ్రెస్ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన గెలుపుకోసం మద్దతు ప్రకటించి పార్టీలో చేరినందుకు ఆయన వారికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడానికి వచ్చిన తాను అందుబాటులో ఉంటాననీ తనను నమ్మి పార్టీలో చేరి తన గెలుపు కోసం కృషి చేసే వారికి తప్పక గుర్తింపునిస్తామని ఆయన కెఎల్‌ఆర్ స్పష్టం చేశారు.

## నేడు మంత్రి సబితా ఇంద్రారెడ్డి నామినేషన్

**ఎల్.బి.నగర్, నవంబర్ 9 ప్రభాతవార్త:** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పొట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి శుక్రవారం తన నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నారు. కర్మాన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో నామినేషన్ పత్రాలకు పూజ చేయించి, ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి భారీ బైక్‌ర్యాలీతో బాలాపూర్, శివాజీచౌక్, పహాడీషరీఫ్, తుక్కు గూడ, మహేశ్వరంగేట్, సిరిగిరిపురం మీదుగా మహేశ్వరం మండల తహసిల్దార్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా సబితాఇంద్రారెడ్డి నామినేషన్ పత్రాలను దాఖలు చేస్తారు. నామినేషన్ అనంతరం మహేశ్వరం మండల కేంద్రంలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు కోరారు.

## ప్రజలకు సేవ చేస్తా : మర్రి రాజశేఖర్‌రెడ్డి

### మల్కాజిగిరి బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు



నామినేషన్ దాఖలు చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి

**మల్కాజిగిరి, అక్టోబర్ 9 ప్రభాతవార్త :** మల్కాజిగిరి బిఆర్ఎస్ అభ్యర్థిగా మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో నామినేషన్ వేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజికవర్గం అభివృద్దే ధ్యేయంగా తాను పనిచేస్తానని, నీతికి, నిజాయితీకి కట్టుబడి తాను ప్రజలకు సేవ చేస్తానని ప్రజలు స్వేచ్ఛగా మెలిగేటట్లు తాను కృషి చేస్తానని తెలియజేశారు. ఇక్కడున్న అన్ని సమస్యలు పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇస్తున్నాను కాబట్టి తనకు ఈ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మర్రి మమతారెడ్డి, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, మల్కాజిగిరి ఇంచార్జి పదం పరశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నామినేషన్‌కు తరలిన నాయకులు



పెద్దఅంబర్‌పేట నుంచి ర్యాలీగా తరలివెళ్తున్న నాయకులు

**హయత్‌నగర్, నవంబరు 9 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నామినేషన్‌కు పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. పార్టీ మున్సిపాలిటీ కమిటీ ప్రధాన కార్యదర్శి పాశందామోదర్, మాజీ అధ్యక్షుడు కంచర్ల సత్యనారాయణరెడ్డి (చింటు), 4వ వార్డు కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యావతి విజేందర్‌రెడ్డి, కుంట్లూర్, తట్టిఅన్నారం నాయకులు బలరాం, ప్రభాకర్‌రెడ్డి, రావులగోపాల్, విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఇబ్రహీంపట్నం వరకు కార్లు,బైక్‌లలో ర్యాలీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు నగేష్, బాలకృష్ణ, సత్తార్‌పాషా పాల్గొన్నారు.

## మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి : మైనంపల్లి



ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న మైనంపల్లి

**మల్కాజిగిరి, అక్టోబర్ 9 ప్రభాతవార్త :** ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్టీసి కాలనీ బండ చెరువు కబ్జాకు గురవుతుందని విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు బండ చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేసానని నేను చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించి తనను భారీ మోజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే మైనంపల్లి కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్‌కుమార్, జితేంద్రనాథ్, సతీష్‌కుమార్, పిట్టల శ్రీనివాస్, గుండా నిరంజన్, వెంకటేష్‌యాదవ్, బి కే శ్రీనివాస్, వినోద్‌యాదవ్ ఉమేష్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు

## మహేశ్వరం నియోజకవర్గంనుండి అందెలను గెలిపించండి : బండి సంజయ్



నామినేషన్ ర్యాలీకి హాజరైన బండి సంజయ్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 9 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా పోటీచేస్తున్న అందెల శ్రీరాములుయాదవ్‌ను గెలిపించాలని బిజెపి జాతీయ ప్రధానకార్యదర్శి,పార్టీ ఎన్నికల స్టార్ క్యాంపెనయిర్ బండి సంజయ్ కుమార్ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం అందెల శ్రీరాములుయాదవ్ కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్సీ ఎవిఎన్‌రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి తదితరులతో కలిసి నామినేషన్ పత్రాలను స్వామి వారి ముందు ఉంచి ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం భారీ ర్యాలీతో ఆట్టహాసంగా నామినేషన్ దాఖలు చేయడానికి మహేశ్వరం మండల కేంద్రానికి తరలివెళ్ళారు. అయితే మార్గమధ్యంలో ర్యాలీకి బండి సంజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు యాదవ్ ఆధ్వర్యంలో ఆయనను భారీగజమాలతో సన్మానించారు. అయితే ఖానాపూర్‌కు అత్యవసరంగా హెలిక్యాప్టర్‌లో వెళ్ళాల్సి ఉండడంతో ఆయన అందెలను ఆశీర్వదించి మీడియాకు ప్రసంగ పాఠం ప్రతులను విడుదల చేశారు. అందెల నామినేషన్ ర్యాలీలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వేలాది మంది బిజెపి పార్టీ శ్రేణులు పాల్గొన్నాయి. నామినేషన్ ర్యాలీలో మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, పార్టీ అధికార ప్రతినిధి తూళ్ళ వీరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్‌ఆర్‌కు నాయకుల ఘన స్వాగతం



బిఎల్‌ఆర్‌కు వీరతిలకం దిద్దుతున్న కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

**నాచారం, నవంబర్ 11 ప్రభాతవార్త:** ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి కార్పోరేటర్ శాంతిసాయిజన్ వీరతిలకం దిద్దారు. మల్లాపూర్ నుంచి నాచారం మీదుగా ఉప్పల్ వైపు నామినేషన్ దాఖలు చేసేందుకు వెళ్లుతున్న బిఎల్‌ఆర్‌కు నాచారంలో ఘనస్వాగతం పలికారు. కార్పోరేటర్ ఆద్వర్యంలో బూత్ కమిటీ నాయకులు, కార్యకర్తలు హారంగా ఏర్పడి లక్ష్మారెడ్డికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

**తుర్కయంజాల్, అక్టోబర్ 9 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్‌లో కొంద్రు పురుషోత్తం ఆధ్వర్యంలో మాదిగ విశ్వరూప మహాసభ కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవంబరు 11న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే మాదిగ, ఊపకులాల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలన్నారు. ఈ మహా సభకు ముఖ్య అతిథులుగా ప్రధాని మోడీ వస్తున్నారని మాదిగ, ఉపకులాల ప్రజలారా తరతరాలుగా అన్యాయానికి గురైన కోట్లాది మంది మాదిగ ఉపకులాల ప్రజల ఆవేదన, మన ఐక్యతను, పట్టుదలను మోడి ముందు లక్షలాదిగా తరలివచ్చి ప్రదర్శించి తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చి గళ్ళ రమేష్, మల్లెల ప్రేమ్‌సాయి, వద్దిగల బాబు, కొమ్ము మహేష్ మాదిగ, కొంగరి రవిమాదిగ, పంది సతీష్‌మాదిగ, సిద్దాపురం శ్రీకాంత్ మాదిగ, మల్లెల రఘు, మల్లెల సాయిలు, మల్లెల రాజయ్య, కొమ్మని దర్శన్, మేతరి యాదగిరి. తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల కోసం ఆత్మగౌరవ భవనాలకు స్థలాలు, నిధులు ఇచ్చాం : సబితారెడ్డి



సబితా ఇంద్రారెడ్డికి మద్దతు పలుకుతున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

**సరూర్‌నగర్, నవంబర్ 9 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలో ఆర్యవైశ్యుల వినతి మేరకు ఆత్మగౌరవ భవనాల కోసం స్థలాలు, నిధులు ఇచ్చామని మంత్రి, నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంద మల్లమ్మ చౌరస్తా సమీపంలోని వంగ శంకరమ్మ గార్డెన్స్‌లో జరిగిన బాలాపూర్ మండల ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెకు బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నాళ్ళ శ్రీనివాస్‌గుప్త, తేరేటిపల్లి శ్రీనివాస్‌గుప్త తదితరుల ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కుటుంబాలు సబితా ఇంద్రారెడ్డికి పెద్ద ఎత్తున స్వాగతం పలికి ఈ ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కోరిక మేరకు జల్‌పల్లి, కందుకూరు, మహేశ్వరం, బడంగ్‌పేట్‌లలో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవనాలకు స్థలాలను కేటాయించామన్నారు. అదేవిధంగా జిల్లెలగూడ ఆర్‌సిఐ రోడ్డులో వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ నిర్మాణానికి స్థలం ఇప్పించామని ఆమె వెల్లడించారు. సమ్మేళనంలో తమ మద్దతు తెలిపిన ఆర్యవైశ్యులందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ముఖ్యులు అమరవాది లక్ష్మీనారాయణ, ఉప్పల శ్రీనివాస్‌గుప్త, చింతల రవికుమార్ గుప్త, మీర్‌పేట్ మేయర్ ముదావత్ దుర్గదీప్‌లాల్‌చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఆర్యవైశ్య సంఘాల నాయకులు, ఆర్యవైశ్య కుటుంబాల వారు పాల్గొన్నారు.

## దేవాలయాల్లో సుధీర్‌రెడ్డి ప్రత్యేక పూజలు



దేవాలయంలో పూజలు చేస్తున్న సుధీర్‌రెడ్డి

**ఎల్‌బినగర్, నవంబరు 9 ప్రభాతవార్త:** ఎల్‌బినగర్ బిఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి నామినేషన్ వేస్తున్న సరర్భంగా గురువారం ఆయన సతీమణి కమలతో కలిసి పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా దేవాలయం, కొత్తపేట లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం, కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎల్బీనగర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పంకజకు బిఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌రెడ్డి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం, పార్టీ నాయకుడు ముద్దగోని రామ్మోహన్‌గౌడ్, దేవాలయ పాలక మండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, ధర్మకర్తలు మాజీ కార్పొరేటర్లు ఈశ్వరమ్మయాదవ్, కొప్పుల విఠల్‌రెడ్డి, గజ్జల మధుసూదన్ రెడ్డి, ఆడాల రమేష్, వేమిరెడ్డి నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆకుల అరవింద్

**ఎల్‌బినగర్, నవంబరు 9 ప్రభాతవార్త:** సరూర్‌నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఆకుల అరవింద్‌కుమార్, సరూర్నగర్ డివిజన్ టిఆర్ఎస్ మాజీ అధ్యక్షురాలు చమల శైలజరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పిన లక్ష్మారెడ్డి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం దేప భాస్కర్‌రెడ్డి, నిర్మలారెడ్డి, పాపిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే పేదలకు న్యాయం : రావుల

**ఉప్పల్, నవంబరు 9 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీతోనే ప్రజలకు తగు మేలు జరుగుతుందని ఉప్పల్ బిఆర్ఎస్ అసెంబ్లీ ఇంచార్జి రావుల శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం చిలుకానగర్ డివిజన్ నేతలు బన్నాల ప్రవీణ్, పల్లె నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో జరిగిన మన బస్తీ సభలో వారు పాల్గొని ప్రసంగించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రావుల శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం కెసిఆర్‌తోనే పేద, మధ్య తరగతి ప్రజలకు తగు చేయూత అందుతుందని, పేదలకు బస్తీ దవాఖానాలు, రోడ్లు, డ్రైనేజీ తదితర సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటుందన్నారు. గతంలో పదేళ్లలో ఎంతోఅభివృద్ధి చెందిందని, ప్రతిపక్షాలు గొప్పలకు పోయి గ్యారెంటీలు ప్రకటిస్తున్నాయని, కుర్చీలకు, పదవులకు తిప్పలు తప్పవనే విషయాన్ని మర్చిపోతున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ ఉప్పల్‌లో భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్, పల్లె నర్సింగ్‌రావు, జెల్లి మోహన్, నెర్థం భాస్కర్‌గౌడ్, గుడి మధుసూధన్‌రెడ్డి, ఈరెల్లి రవీందర్‌రెడ్డి, జగన్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జెండా ఎగురవేస్తాం : ఎన్వీఎస్‌ఎస్

**ఉప్పల్, నవంబరు 9 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగురవేస్తామని బిజెపి అభ్యర్థి ఎన్వీఎస్‌ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం రామంతాపూర్‌లోని శ్రీ రమా సత్యనారాయణస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగురవేస్తామన్నారు. ప్రభుత్వం అవినీతిలో కూరుకుని పోయిందన్నారు.కాంట్రాక్టర్లు, దళారులు, అవకాశవాదులు పార్టీలు మారి కొత్త అవతారంలో వస్తున్నారని విమర్శించారు. గతంలో తాను చేసిన పనులు తప్పా ఎక్కడా ఒక్క పని కూడా చేయలేదన్నారు. నిత్యం ప్రజలలో ఉండే తను మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు.